# పోడు భూముల సర్వే పక్కాగా చేపట్టాలి



16లో...


కరీంనగర్ వార్త

శుక్రవారం 14, అక్టోబర్ 2022 | 16 పేజీలు





# లక్ష కొట్టు కొలువు పట్టు

2 లో..

- జగిత్యాల మున్సిపాలిటిలో అవినీతి రాజ్యం
- చీకటి ఒప్పందాలతో లక్షలల్లో దందా
- జగిత్యాల మున్సిపాలిటిలో పాత జవాన్‌లను తొలగింపు
- కొత్త జవాన్ ఉద్యోగానికై లక్ష పైనే డిమాండ్
- జవాన్ ఉద్యోగానికై పెరుగుతున్న డిమాండ్
- మున్సిపాలిటిలో జరుగుతున్న అవినీతిపై పలువురి అగ్రహం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపాలిటిలో అనేక అవకతవకలు జరుగుతుండగా రోజుకొకటి వెలుగులోకి రావడంతో జగిత్యాల ప్రజలు ఆశ్చర్యకరంగా కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటిలో ఎలాంటి అవినీతి జరుగుకుండా ఉండాలని మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల వద్దనుండి ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనులు చేయాలని మంత్రి కేటిఆర్ మున్సిపల్ ప్రజాప్రతినిధులను హైద్రాబాద్ పిలిపించుకొని సమావేశంలో గట్టిగా చెప్పినప్పటికీ జగిత్యాల మున్సిపాలిటిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. జగిత్యాల మున్సిపాలిటిలో 48 వార్డులు ఉండగా, జగిత్యాలను నాలుగు జోన్లుగా విభజించగా ఒక్కొక్క జోన్‌కు ఇద్దరు జవానులను నియమించి పట్టణంలో శానిటేషన్ పనులను నిర్వహిస్తున్నారు.

# మూడు నెలలుగా ప్రధాన రహదారి బంద్



**కోనరావుపేట, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి ఆనుకోని ఉన్న కోనరావుపేట మండలంలో రహదారుల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. వాహనదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే నిత్యం ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి నిమ్మపల్లి మీదుగా నిజామాబాద్ జిల్లాకు వెళ్లెందుకు ఉన్న ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండాపూర్ గ్రామం వద్ద ఉన్న పెంటివాగు కాజ్‌వే పూర్తిగా కొట్టుకుపోయింది. మూడు నెలలుగా ఈ రహదారి వెంట వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో వాహనదారులు నిమ్మపల్లి, మరిమడ్ల, నిజామాబాద్ జిల్లాకు వెళ్లెందుకు చుట్టూ తిరిగి కోనరావుపేట మండల కేంద్రం మీదుగా వెళ్లె పరిస్థితి నెలకొంది.

- నిజామాబాద్ జిల్లాకు వెళ్లెందుకు ఇక్కట్లు
- భారీ వర్షాలకు కొట్టుకుపోయిన పెంటివాగు కాజ్‌వే
- మరమ్మతులకు నోచుకోని కాజ్‌వే
- అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులకు ఇబ్బందులు
- మండల కేంద్రంలోని కాజ్‌వేకు గుంత
- నిధుల మంజూరైనా పనుల జాడేది
- యథావిధిగా రాకపోకలు ప్రారంభమేప్పుడు

2 లో..



## తొలి మెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా
# అమలు చేయాలి

- రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, తొలి మె ట్టును జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ సంబంధించిన అధికారులను ఆదేశించారు.



2వ పేజీలో...



# నల్లనేలకు పచ్చ తోరణం

- పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సింగరేణి
- వృక్షాలుగా మారుతున్న హరితహారం మొక్కలు
- చిట్టడవులుగా సింగరేణి ఓబి కుప్పలు

**రామగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణే ప్రథమ లక్ష్యంగా నల్ల సింగరేణి సంస్థ ప్రాంతాల్లో ఎటు చూసినా పచ్చని మొక్కలతో హరిత శోభను సంతరించుకుంటూ మందుకెళ్తుతంది. హరితహారతంలో నల్లనేలకు గత 8 సంవత్సరాల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు తెలంగాణకు హరితహారం అనే నినాదం సింగరేణి సంస్థకు మరింతగా తోడైంది.

8వ పేజీలో...

# లక్ష కొట్టు కొలువు పట్టు

మొదటి పేజీ తరువాయి...




అందులో భాగంగా గతంలో 8 మంది జవానులకు చదువురాదని, సెల్‌ఫోన్ ఉపయోగించరాదని, వాట్సఫ్‌లో ఫోటోలు తీసి పంపించరాదని గతంలో పనిచేసిన మున్సిపల్ కమీషనర్ స్వరూపరాణి జిల్లా కలెక్టర్ రవి అప్రువల్ తీసుకొని అందులో కొందరిని తొలగించింది. అనంతరం సుమారు 325 మంది కార్మికులలో కొంచెం చదువు వచ్చి, సెల్ ఫోన్ వాట్సఫ్ ఉపయోగించే అనుభవం ఉన్న కొత్తవారిని జవాన్‌లుగా నియమించింది. కాగా పాత కమీషనర్ స్వరూపరాణి బదిలిపై వెళ్లిన తర్వాత ఆమె నియమించిన జవాన్‌లు సక్రమంగా పనిచేస్తున్నప్పటికి వారిని పక్కన పెట్టి వేరే వారి వద్ద 1 లక్ష రూపాయాలు తీసుకోని జవానులుగా నియమాకం చేస్తున్నట్లు సమాచారం. ఆఫైల్ మున్సిపల్ కమీషనర్ వద్దకు వెళ్లినట్లు కమిషనర్ టేబుల్‌పై సంతకం కోసం వేచి చూస్తున్నట్లు సమాచారం. కాగా మళ్లీ జవాన్‌లను ఎందుకు మార్చుతున్నట్లు సమాచారం మాత్రం ఎవరికి తెలియదు. కొందరు ప్రోద్భలంతోనే డబ్బులు తీసుకోని జవానులను నియమిస్తున్నట్లు పలువురు అరోపిస్తున్నారు. అంతే కాకుండా కంప్యూటర్ ఆపరేటర్ వద్ద సుమారు 2 లక్షలు రూపాయలు తీసుకొని నియమించుకోగా ఆ వ్యక్తికి వర్క్ రాకపోవడంతో బదిలిపై వెళ్లిన కమిషనర్ తొలగించింది. మళ్లీ అతనినే సిస్టం వర్కర్‌గా నియమించుకున్నారు. దీంతో అతని వద్ద డబ్బులు తీసుకోవడంతోనే అతనినే మళ్లి సిస్టం వర్కర్‌గా నియమించుకున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. అంతే కాకుండా మున్సిపల్ కార్మికులలో 4గురు కార్మికులు విధులకు హాజరు కాకపోతున్నటికి ఆ నలుగురు జీతాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇంతే కాకుండా జగిత్యాల మున్సిపల్‌లో అనేక అక్రమాలు జరుగుతున్నప్పటికి జగిత్యాల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్ చూచి చూడనట్లు వ్యవహారించడంతో పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, సంబందిత అధికారులు స్పందించి జగిత్యాల మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని, గతంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ప్రజాప్రతినిధులు, అధికారులపై చర్యలు తీసుకొని జగిత్యాల మున్సిపల్‌ను కాపాడి పట్టణ అభివృద్ధికై కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. కాగా ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ గంగాధర్‌ను వివరణ కోరడానికి ఫోన్ చేయగా అందుబాటులో లేడు.

# మూడు నెలలుగా ప్రధాన రహదారి బంద్





మొదటి పేజీ తరువాయి...

నిత్యం వాహనాల తాకిడి ఎక్కువ కావడంతో మండల కేంద్రానికి వచ్చే పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న ప్రధాన రహదారికి గుంత పడింది. ఈ కాజ్‌వే మీదుగా భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ దారి వెంట మండల అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి వెళ్లుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ఇక్కడ వంతెన నిర్మాణం కోసం రూ.40 లక్షల వరకు నిధులు మంజూరు చేసి, నిర్మాణం పనులను సైతం కాంట్రాక్టర్‌కు అప్పగించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ముగ్గుపోసి, పనులు ప్రారంభించేందుకు భూమి పూజ సైతం చేసి, పత్తాలేకుండా పోయాడు. పనులు ప్రారంభమయ్యేది ఎప్పుడూ, పూర్తి అయ్యేది ఎప్పుడూ అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా మూలవాగు పరివాహాక ప్రాంతాల పై ఉన్న కాజ్‌వేలు భారీ వర్షాలకు సైతం కొట్టుకుపోయాయి. మామిడిపల్లి- నిజామాబాద్ గ్రామాలకు వెళ్లె కాజ్‌వే కొట్టుకుపోవడంతో వేములవాడకు వెళ్లె వారు నిత్యం కాజ్‌వే పైనా సర్కస్ ఫిట్‌లు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాల్లో వాహనదాలు అదుపుతప్పి కింద పడి గాయాలపాలయ్యారు. బావుసాయిపేట- వెంకట్రావుపేట గ్రామాల మధ్య ఉన్న మూలవాగు పై ఉన్న కాజ్‌వే సైతం కొట్టుకుపోవడంతో తాత్కాలిక మరమ్మతులు చేయడంతో ద్విచక్రవాహనాలు వెళ్లె పరిస్థితి నెలకొంది. అదేవిధంగా వట్టిమల్ల-నిమ్మపల్లి గ్రామాల మధ్య మూలవాగు పై ఉన్న కాజ్‌వేకు తాత్కాలిక మరమ్మతులు చేశారు. వట్టిమల్ల గొల్లపల్లి వద్ద కల్వర్టు సైతం కొట్టుకుపోవడంతో తాత్కాలిక మరమ్మతులతో రాకపోకలు సాగతుతున్నాయి. కానీ కొండాపూర్ పెంటివాగు కాజ్‌వే కొట్టుకుపోవడం, వరద ఉధృతి ఉండడంతో మరమ్మతులు చేయలేకపోతున్నట్లు అధికారులు కుంటి సాకులు చెబుతున్నారు. సిరిసిల్ల చంద్రంపేట నుంచి మరిమడ్ల వరకు రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం రూ.3.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. అదేవిధంగా మామిడిపల్లి-నిజామాబాద్‌కు రోడ్డు మరమ్మతులకు రూ.కోటి 3 లక్షల నిధులను మంజూరు చేసింది. మామిడిపల్లి- వట్టిమల్ల అజ్మీరా తండా వరకు రూ. 4 కోట్లు నిధులు మంజూరు చేశారు. కానీ ఇంకా పనులు మాత్రం ప్రారంభించ లేదు. దీంతో నిత్యం ఇతర ప్రాంతాలకు వెళ్లె వాహనదారులు ఇబ్బందులు పడుతుండగా, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లు, కాజ్‌వేలు మరమ్మతులు చేపట్టి రాకపోకలు యధావిదిగా సాగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.





### తొలి మెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా

# అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి...



### - రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ

తొలిమెట్టు కార్యక్రమం అమలుపై గురువారం హైదరాబాద్ నుంచి విద్యా శాఖ స్కూల్‌ఎడ్యూకేషన్ సంచాలకులు శ్రీదేవసేన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాలో కలెక్టర్లు విద్యా శాఖ అధికారులతో రాష్ట్ర విదా య్ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవితో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ విద్యా శాఖ అధికారులతో, సంబంధిత అధికారులతో తొలి మెట్టుపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఈఈ పంచాయతీ రాజ్ ముని రాజు, ఈఈఆర్ అండ్ బి.నర్సింహచారి, ఈడిఎం కవిత, మండల శాఖ అధికారులు తదితరులున్నారు.



# జర్నలిస్టుపై అటవీ శాఖాధికారి దాడి

### దాడికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి..

### అటవీశాఖ కార్యాలయం ముందు జర్నలిస్టుల ధర్నా

మహబూబాబాద్ అగ్రికల్చర్, ప్రభాతవార్త

ఇటీవల జిల్లాలోని గంగారం మండలంలో పోడు భూముల సర్వేలో భాగంగా సంబంధించిన అంశాలపై మన తెలంగాణ పత్రిక జర్నలిస్టు పల్లె సురేష్‌పై అటవీ శాఖ అధికారుల తీరు పట్ల ప్రశ్నించడంతో అతనిపై దాడి చేసిన ఫారెస్టు బీట్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంఘాల నాయకులతో పాటు వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు డిమాండు చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం మదర్‌థెరిస్సా సెంటర్లో జర్నలిస్టులు చేస్తున్న ఆందోళనకు పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు. అనంతరం పర్కాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు పల్లె సురేష్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బీట్ ఆఫీసర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చుక్కల మధు, రంగా చౌదరి, ఫయాజ్, ఉదయ్‌ధీర్, రాంప్రసాద్, శ్రీహరి, కల్లూరి ప్రభాకర్, అట్రోజు రాజు, చందు, శెట్టి వెంకన్న, కిరణ్; సతీష్, బోనగిరి శ్రీనివాస్, సుభాని, మహేష్, సాయికుమార్, యశ్వంత్, ప్రవీణ్, ముఖేష్, వీరేందర్, నాయకులు అజయ సారథి, పెరుగు కుమార్, శశికుమార్, విద్యార్థి సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల ఆత్మహత్యలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

### నిధుల కొరతతో కొట్టు మిట్టడుతున్న పంచాయతీలు
### జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ చైర్మన్ తాటిపర్తి శోభరాణి



పెగడపల్లి - ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవటంతో గ్రామా పంచాయితీలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టడుతున్నాయని వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని జగిత్యాల జల్లా పంచాయతీరాజ్ ఛాంబార్ చైర్మన్ బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి డిమాండు చేశారు. గురువారం పెగడపల్లి మండల కేంద్రంలో నంచర్ల సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్‌లతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేసి నెలలు గడుస్తున్న బిల్లులు రాక పనుల కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక కొందరు సర్పంచ్‌లు మనస్థాపం చెంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల ఆత్మహత్యలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. గ్రామ పంచాయతీల నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. ట్రెజరీల చుట్టు బిల్లుల కోసం సర్పంచ్‌లు నెలల తరబడి తిరుగుతున్నారని, కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మల్లించి గ్రామాల అభివృద్ధిని ఆడ్డుకుంటుందన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా వంద శాతం గ్రామ పంచాయతీ ఖాతలో పడు తాయని ఆందుకోసం ప్రత్యేక ఖాతాలు తెరిచి నెలలు గడుస్తూన్నా అందులో జమ కాలేదన్నారు. వెంటనే కేంద్ర నిధులను నెల నెల గ్రామా పంచాయితీల ఖాతాల్లో జమ చేయాలన్నారు. గాంధీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామా పంచాయితీలకు నిధులు విడుదల చేయాలన్నారు.

## కులం పేరుతో దూషించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

ప్రభాతవార్త,గంగాధర

గంగాధర మండలం ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్‌ని కులం పేరుతో దూషించినందుకు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సి,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేస్తునట్లు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై కథనం మేరకు గ్రామ సర్పంచ్ వడ్లూరి అనిత గ్రమంలో క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం ఈనెల 9వ తేదిన తన భర్త ఆదిమల్లుతో పాటు వంగ శ్రీధర్ ఇరువురు ట్రాక్టర్ల సహాయంతో సమీప వాగు నుండి ఇసుకను తరలిస్తుడంగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సర్పంచ్ వడ్లూరి అనిత తన భర్త ఆదిమల్లులను కులం పేరుతో దూషించి అవమానించడం,చంపుతానని బెదిరించడంతో సదరు వ్యక్తులపై ఇచ్చి పిర్యాదు మేరకు ఎస్సి,ఎస్టి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## అటవీశాఖ అధికారులు గ్రామస్తులకు గొడవ

### -16 మందిపై కేసు నమోదు

వీర్నపల్లి, ప్రభాతవార్త:

గ్రామస్తులకు, అటవీశాఖ అధికారులకు మధ్య వాగ్వదం చోటుచేసుకున్న ఘటన వీర్నపల్లి మండలం కంచర్లలో వెలుగుచూసింది. అటవీ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి చెట్లను నరుకుతున్నారనే కారణంలో 16 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గూడ అపూర్వ గురువారం తెలిపారు. పలువురు వ్యక్తులు స్థానిక ప్రజాప్రతినిధితోపాటు మరో వ్యక్తి సహకారంతో వృక్షాలను నేలకూల్చారని తెలిపారు. సెక్షన్ అధికారి పద్మలత ఫిర్యాదు మేరకు 16 మందిపై కేసు నమోదు చేశామన్నారు. మరికొంత మందిని గుర్తించి కేసులు చేస్తామని తెలిపారు.

## నెంబర్ ప్లేట్స్ లేని వాహనదారులపై క్రిమినల్ కేసులు

### - రామగుండం ట్రాఫిక్ ఎసిపి బాలరాజు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలను నడిపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రామగుండం ట్రాఫిక్ ఎసిపి బాలరాజు హెచ్చరించారు. రామగుండం ట్రాఫిక్ ఎసిపి బాలరాజు, సిఐ కె.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోతనకాలనీలో నెంబర్ ప్లేట్స్ లేకుండా, టిఆర్ఎస్ నెంబర్ వేయించకుండా, నెంబర్ ప్లేట్‌ని వంచడం, స్టిక్కర్లు అతికించడం, రిజిస్ట్రేషన్ నెంబర్ చెరిగిపోయి కనిపించకుండా ఉన్నటువంటి ట్రిపుల్ రైడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులపై స్పెషల్ డ్రైవ్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 వాహనాలను పట్టుకొని 22,400 రూపాయల జరిమానాలను విధించారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా గమ్యం చేరాలన్నదే మా ఆకాంక్షని, దానికి అనుగుణంగానే తాము విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, ఎఎస్ఐ లక్ష్మారెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

## వార్త దిన పత్రిక ఎఫెక్ట్

### అనుమతు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న మైనింగ్ సిబ్బంది




రామగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

రామగిరి మండలంలోకి వివిధ ప్రాంతాలు మంథని, గుంజపడుగు, ఖమ్మపల్లి, తదితర ప్రాంతాల మానేరు పరీవాహక ప్రదేశాల్లోంచి అక్రమ ఇసుక దందాను కొనసాగిస్తున్నారు. కాగా "వార్త దిన పత్రిక"లో గత మూడు రోజులుగా వరుసగా పలు శీర్షికలను ప్రచురించడం జరుగుతుంది. దీంతో మైనింగ్ శాఖా సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది ప్రత్యేక నిఘాతో తనిఖీలు చేస్తున్నారని సమాచారం. కాగా గురువారం తెల్లవారు జామున అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న తరలిస్తుండగా బేగంపేట్ గ్రామా శివారులో మైనింగ్ శాఖ ప్రత్యేక విభాగం సిబ్బంది అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరని తెలిపారు. కాగా తదిపరి చర్యల నిమిత్తం రామగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారని మైనింగ్ శాఖ స్బింబదితో పాటు రామగిరి పోలీసులు తెలిపారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కుటుంబ కలహాలతో ఏగలేక జీవితంపై విరక్తి చెంది క్రిమిసంహారక మందు సేవించి వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో రోజున జరిగింది ఎస్ఐ రాజువర్ధన్ తెలిపిన వివరాల పతనం ప్రకారం వివాహిత ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కాల్వశ్రీ రాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన చిర్లంచ స్వప్న 30 సంవత్సరాలు అనే వివాహితను కుటుంబీకులు పరుచు అనుమానిస్తూ బూతు పదజాలాలతో దూషించి ఇబ్బందులకు గురి చేసేవారుదీనితో తీవ్ర మనస్థాపనకు గరై ఇటీవల ఇంట్లో గల క్రిమిసంహారక మందుసేవించింది అది గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రోజున మృతి చెందింది. మృతిరాలి కుటుంబీకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వేధింపులకు గురిచేసినవారిపై కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్గం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రాజువర్ధన్ తెలిపారు. మృతిరాలికి భర్తతో పాటు కుమారుడు,కుమార్తై ఉన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కేసు పై డీఎస్పీ విచారణ

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గొల్లపల్లి గ్రామంలో నమోదైనా ఎస్సి,ఎస్టీ కేసు పై వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ విచారణ చేపట్టారు. పెంట రమేష్‌ను గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి మధు, చిగుర్ల వెంకటేశం ,నందెల్ల రాజులు కులం పేరుతో దూషించారిని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దీంతో గ్రామంలో సాక్షులను విచారించి, తదుపరి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నాగేంద్రచారీ వివరించారు. ఆయన వెంట ఎస్ఐ రమాకాంత్ ఉన్నారు.

## నేరాలు-దారుణాలు



## పలు వార్డులను సందర్శించిన మున్సిపల్ కమీషనర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ కొంద్ర నరసింహ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులను ఆయా కలనీలకు చెందిన కౌన్సిలర్లతో కలిసి ఉదయాన్నే తిరిగి సందర్శించారు. మార్కండేయ కాలనీలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమతమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్లపై వేయరాదని, చెత్తను డస్ట్ డబ్బాలో వేసి ఆటోలో వేయాలని సూచించారు. మున్సిపల్ ను స్వచ్ఛ మున్సిపల్‌గా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి ముందుకు సాగాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడంతో ఎలాంటి రోగాలు దరిచేరవని సూచించారు.

## వానరానికి అంత్యక్రియలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు వానరం మృతి చెందడంతో సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వానరానికి హిందు సాంప్ర దాయం ప్రకారం దహణ సంస్కారాలు నిర్వహించారు. సోమ వారం రోజున వానరానికి విగ్రహ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట సదయ్య, మీసా చంద్రయ్య, శనిగరం సదయ్య, రాజకొమురయ్య, ఛత్రపతి యువసేన, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## బండపల్లిలో వరుస దొంగతనాలు

### - పోలీసుల అదుపులో యువకుడు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గత 15 రోజుల నుండి వరుస దొంగతనాలు జరగడంతో గ్రామస్తులు ఈ సంఘటనపై సీరియస్‌గా దృష్టిసారించారు. ద్విచక్ర వాహనాల బ్యాటరీలు, విద్యుత్ మోటార్లు, హార్వెస్టర్‌ల టైర్లతో పాటు పలు వస్తువులు అపహరణకు గురికాగా వరుస దొంగతనాలపై గ్రామస్తులు నజర్ పెట్టారు. బావుసాయిపేట గ్రామానికి వెళ్లే రహదారిలో పంట పొలాల వద్ద నిలిపిన ద్విచక్ర వాహనం బ్యాటరీని దొంగలించగా ఇది పసిగట్టిన యువకులు యువకుడిని పట్టుకున్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశమై దొంగతనానికి పాల్పడిన యువకుడిని పోలీసులకు అప్పగించారు.

## పంచాయతీ కార్యదర్శి పై దాడి

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం జై సేవాలాల్ ఊరుతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపాడు. ఆయన వివరాల ప్రకారం.. గురువారం పోడు భూముల సర్వే ముగించుకోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఉన్న కార్యదర్శి రమేష్ పై అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ సాగర్ దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో గాయపడిన రమేష్ ఫిర్యాదు మేరకు సాగర్ పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## జోగిన్‌పల్లిలో అరోగ్య క్యాంపు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో కోరుట్ల ప్రభుత్వ దవాఖాన అధ్వర్యంలో అరోగ్య క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు షుగర్ టెస్టులు, రక్త పరీక్షలు నిర్వహించి తాగు మత్రాలు అంద జేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దుంపల నర్సు రాజనర్సయ్య, ఉపసర్పంచ్ తిరుపతి, వార్డుసభ్యులు, డాక్టర్లు జగిత్యాల జిల్లా అధాకారి డిఎం, హెచ్ఎం శ్రీధర్, డిపిఎం మెడికల్ అధికారి అనిల్, ధనుంజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరస్యత అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామంలో ఆర్థిక అక్షరస్యత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎఫ్ఎల్ కోర్డినెటర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై సురక్ష భీమాయోజన, జీవన జ్యోతి భీమాయోజన, అటల్ పెన్షన్‌యోజన, లెబర్‌కార్డు జందన్‌ఖాతా, సుకన్య సమృద్ధియోజన, సైబర్ క్రైమ్ మోసాలపై వివరించారు. సర్పంచ్ వనతడుపుల అంజయ్య మాట్లాడుతూ ప్రజలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఒడ్డెర సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన 2 లక్షల వక్తిగత బీమా స్వంత డబ్బులతో చేయిస్తాని అన్నారు. ఈకార్యక్రమంలో సిఎఫ్ఎల్ ఫీల్డ్ ఇన్వెస్ట్ గెటర్ నాగేంద్రప్రసాద్, లక్ష్మన్, కనకయ్య, ఒడ్డెర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నాగం భూమయ్యకు పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండల జడ్పీటీసీ సభ్యులు నాగం భూమయ్య కూతురు వస్మిత బుధవారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. కాగా భూమయ్యను జిల్లా జడ్పీ చైర్మెన్ దావ వసంత సురేష్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, జిల్లా బందు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌లు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఎంపీపీలు రేవతి, నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు గంగాప్రసాద్, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజాప్రతినిధులున్నారు.

## పోషకాహారంతో రక్త హీనత దూరం

వీర్నపల్లి, ప్రభాతవార్తః



పోషకాహారంతో రక్తహీనత దూరమవుతుందని అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నాగరాణి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సరకులను ప్రదర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



## నూతన వ్యవసాయ మార్కెట్
# ఏర్పాటు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలంలో నాన్‌వెజ్ మార్కెట్ కేటాయించడాన్ని బీజేపీ పక్షాన స్వాగతిస్తున్నామని, అదే విధంగా రైతులకు అందుబాటులో 10ఎకరాల్లో నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు సురభి భూంరావు అన్నారు. నాన్‌వెజ్ మార్కెట్‌కి కూడా పూర్తి స్థాయి వసతులు ఏర్పాటు చేయాలని, నూతన మార్కెట్ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టి ఆర్డీకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేపట్టకుండా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాడవేని నరేష్, సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారాంగౌడ్, మండలాధ్యక్షుడు పంచిరి విజయ్, నాయకులు పూదరి అరుణ, సుఖేందర్‌గౌడ్, నిశాంత్, కార్తీక్, రంజిత్, రాజేందర్, ప్రసాద్, వేణుగోపాల్, శ్రీనివాస్‌రావు, రాజమురళి, శ్రీనివాస్, వెంకటేష్, వాసు, నర్సయ్య, వెంకటి, అశోక్, రమేష్, రాజేందర్, శంకర్, రాజేష్, ప్రసాద్, సాగర్, నవీన్, సాయిచంద్, నాగరాజు, ఓం ప్రకాష్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టవేత

కోనరావుపేట, ప్రభాతవార్త

కోనరావుపేట మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. కనగర్తి గ్రామం వద్ద, రాజన్న గొల్లపల్లి గ్రామ శివారులో ఇసుకట్రాక్టర్లను పట్టుకోని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. ట్రాక్టర్ యాజమానులు బడే పృధ్వీ, సిరిసిల్ల చిన్నబోనాలకు చెందిన యాజమాని వంశీ, డ్రైవరు చందుల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## బహిరంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు

### -ఎస్ఐ రమాకాంత్

కోనరావుపేట, ప్రభాతవార్త

బహిరంగ ప్రదేశాల్లో మద్య పానం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ గ్రామ శివారులో గ్రామానికి చెందని ఏడుగురు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడంతో వారిని పట్టుకోని కేసు నమోదు చేశామన్నారు. మండలంలో ఏవరైనా బహిరంగా ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఇతరులను ఇబ్బందులను గురి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నిత్యం మండలంలో డ్రంక్ అండ్ డ్రై కార్యక్రమం చేపడతమన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమాకాంత్ హెచ్చరించారు.

## పెద్దపల్లి కలెక్టర్‌ను కలిసిన సింగరేణి డైరెక్టర్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణను, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణను, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ నర్సింహమూర్తిని సింగరేణి సంస్థ డైరెక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ పిపి అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం, ఎస్ఓటూ డైరెక్టర్ పిపి సుధాకర్‌లు గురువారం కలిశారు. ఈ సందర్భంగా రామగుండం రీజియన్‌లో గల సింగరేణి భూ సేకరణ సమస్యలు, భూ అనుమతుల గురించి చర్చించారు. భూసేకరణ, అనుమతులకు సంబంధించి త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరించాలని డైరెక్టర్లు కోరారు. కార్యక్రమంలో ఆర్జీ 1 ఇన్‌ఛార్జి జిఎం బి.సైదులు, ఆర్జీ 2 జిఎం మనోహర్, ఆర్జీ 3 జిఎం టివి.రావు, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం ఉన్నారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వీఆర్‌ఏలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



రాష్ట్ర వీఆర్ఏ జేఏసి ఇచ్చిన పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై వీఆర్‌ఏలు రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25 నుండి సమ్మె చేయగా అక్టోబర్ 12 బుధవారం నాడు రాష్ట్ర వీఆర్ఏ జేఏసి నాయకులతో (టిఆర్ఇఎస్ఏ) కలసి వీఆర్‌ఏల డిమాండ్ల కొరకు సిఎస్ సోమేష్‌కుమార్‌తో జరిపిన ( ప్రభుత్వం వీఆర్‌ఏల డిమాండ్లను అంగికరించి త్వరలో సంతోషకరమైన శుభవార్త చెబుతామనడంతో) చర్చలు ఫలించడంతో రాష్ట్ర ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి అక్టోబర్ 13 గురువారం నుండి సమ్మెను విరమింపజేస్తున్నామని మండల వీఆర్ఏ జేఏసి అధ్యక్షుడు భైరుమల్ల తిరుపతి తెలిపారు. మా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసిన టిఆర్ఇఎస్ఏ నాయకులకు, రాష్ట్ర వీఆర్ఏ జేఏసి నాయకులకు, జిల్లా జేఏసి నాయకులకు, గత 80 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలకు, ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సు కోసం ధర్నా

### - వినతిపత్రాలు ఎన్ని ఇచ్చినా చెత్త బుట్టపాలే

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని నామాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని బీజేవైఎం, ఏబీవీపీ నాయకులు మోడల్ స్కూల్ సమీపంలో విద్యార్థులతో కలిసి సిద్దిపేట -కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల ఆర్టీసీ డీయంకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా అవి చెత బుట్టపాలు అయ్యాయి తప్ప సమస్యను పరిష్కారం చేయలేదని అన్నారు. గతంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తే డీయం తూతూ మంత్రంగా రూట్ మ్యాప్‌ను పరిశీలించినట్లు చేసి ఒకటి రెండు రోజులు బస్సును నడిపించారని ఆరోపించారు. లాభ నష్టాల గూర్చి లెక్కలు వేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వానికి తగదన్నారు. బీజేవై యం మండల అధ్య క్షుడు



కుడుకల జనార్దన్, ఇదే విషయమై డీయంకు ఫోన్ చేయగా నిర్లక్ష్యపు సమాధానం ఇస్తూ విద్యార్థులు రైస్ మిల్లు క్రాస్ రోడ్డు వరకు నడిచి వచ్చి బస్సు ఎక్కాలని తనతో మాట్లాడారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏబీవీపీ మండల అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో విద్యార్థులకు మండలం మొత్తానికి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, కిట్టు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## సహకార సంఘం అధ్యక్షుడిగా నాగుల రాజయ్య నియామకం

<u>వెల్గటూర్,ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపెల్లి గ్రామానికి సంభందించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా స్తంభంపల్లి గ్రామానికి చెందిన నాగుల రాజయ్య గురువారం నియామకం అయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుమ్ముల శంక రయ్య, ఉపాధ్యాక్షులుగా గుమ్ముల గంగయ్య, డైరెక్టర్లుగా నాగుల రమేష్, గంగాధరి గణేష్,నాగుల రమేష్,నాగుల కిషన్, బీరుసానికి చెందిన గుమ్ముల వెంకటేష్, బోరె ఊషయ్యలు నియామకం అయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజయ్య మాట్లాడుతూ సంఘం అబివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శివ నాగేంద్రరెడ్డి, సీఈఓ పుట్టపాక రాజయ్య,వడుకాపురం సంతోష్,అనిల్ పాల్గొన్నారు.

## లక్ష్మిపూర్‌లో పశువులకు టీకాలు

<u>జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామ పశువైద్య సబ్ సెంటర్ పరిధిలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఉన్నతాదికారుల ఆధ్వర్యంలో పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలో భాగంగా గురువారం 142 గేదెలకు 46 తెల్ల పశువులకు గోట్ పాక్స్ వ్యాక్సిన్ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూర్తి పూర్ణచందర్,వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి,ఆఫీస్ సబార్డినేట్స్ అనిత,రాజు,సహయకులు సంజయ్,రిటైర్డ్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పి.రాజం,గ్రామ సర్పంచ్ చెరుకు జాన్,ఎంపిటిసి నలవాల సునీతలక్ష్మణ్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ధర్నాలు, విధుల్లోకి చేరిన వీఆర్ఏలు

<u>చిగురుమామిడి, ప్రభాతవార్త</u>



వీఆర్ఏల న్యాయపరమైన సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, ప్రమోషన్లు, వేతన పెంపు వంటి సమస్యలపై 80 రోజుల పాటు చేసిన ధర్నాలు బుధవారం రోజున ముగిసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం సానుకూలంగా స్పందంచి వారి న్యాయపర సమస్యల గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వీఆర్ఏలు ధర్నా, నిరసనలు విరమించారు. గురువారం రోజున చిగురుమామిడి మండల తహాశీల్దార్ కార్యాలయంలో విధుల్లోకి చేరినట్లు రెవెన్యు శాఖ తెలిపింది. ఈ సందర్భంగా తహాశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ వీఆర్ఏలకు స్వీట్లు తినిపించి ఆహ్వానించారు. 80 రోజుల తరువాత వీఆర్ఏల విధుల్లోకి చేరికతో రెవెన్యుశాఖ హర్షం వ్యక్తం చేసింది. సిబ్బంది లేమితో శాఖపర ఇబ్బందులు పడ్డట్లు, నేటితో ఆ సమస్య తీరిందని అంటున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ తహాశీల్దార్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ పూదరి రాజు, ధరణి సిబ్బంది శ్వేత, భగత్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# 70కోట్ల నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

### - డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

చొప్పదండి పట్టణాభివృద్ధికి 70 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించడం సరికాదని టిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలను మాను కోవాలని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 70 కోట్ల నిధులపై టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిని ఎప్పుడు కూడాఅడ్డుకోరని అభివృద్ధిని స్వాగతిస్తారని అన్నారు. పాత గ్రామ పంచాయితి నుండి ఎన్.టి.ఆర్. విగ్రహం వరకు గల రోడ్డు గుంతలు



గుంతలుగా మారిందని ప్రజలు అష్టకష్టాలు పడుతున్న ఇప్పటి వరకు కనీసం ఎలాంటి మరమ్మత్తులు కూడా చేయించలేదని అన్నారు. ఇరువై మూడున్నర కోట్లతో మార్చిలో శిలఫలకం వేసిన కెటిఆర్ ఇప్పటి వరకు పనులకు అతిగతి లేదని అన్నారు. తట్టెడు మన్ను కూడా తీయలేదని తెలిపారు. అధికారంలోకి వచ్చి తెలంగాణప్రభుత్వం ఎనిమిదిన్నర సంవత్సరాలు గడుస్తున్న దళితులకు ఇస్తానన్నా మూడెకరాల భూమి ఇవ్వలేదని కనీసం ఒక డబుల్ బెడ్‌రూం కూడా ఇవ్వలేదని అన్నారు. రెండవసారి అధికారంలోకి వస్తే లక్షరూపాయల రుణమాఫీ చేస్తానని ఇప్పటికి చేయకపోవడం సిగ్గుచేటని తెలిపారు. గతములో వేసిన రోడ్డు పనుల్లో నాణ్యత లేదని ఆరోపించారు. సెంట్రల్ లైటింగ్ కాంట్రాక్టును మార్చమని చెప్పమే కాని అభివృద్దిని అడ్డుకోమని చెప్పలేదన్నారు. మిషన్ భగీరథపై మూడుకోట్లు వెచ్చించిన ఇంటింటికి పాత బావుల నుండి నీరు వస్తుంది తప్ప కొత్తగా చేసింది ఏమి లేదని అరోపించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కనమల్ల రాజశేఖర్, మండల ఉపాధ్యాక్షులు సంబోజి సునిల్, యూత్ నాయకులు బండారి అకిల్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# గ్రానైట్ లారీల నిత్య ఓవర్ లోడ్‌తో రోడ్లు ధ్వంసం

### సామర్థ్యం సరిపోని రహదారులు, శిథిలమవుతున్న రోడ్లు

<u>చిగురుమామిడి, ప్రభాతవార్త</u>

హుస్నాబాద్ నుండి కరీంనగర్ వరకు వెళ్ళే చిగురుమామిడి మండల రోడ్లపై నిత్యం గ్రానైట్ పెద్ద పెద్ద బండలతో లారీల నిత్య ఓవర్ లోడ్ వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. ఎన్నో సంవత్సరాల పాటు నాణ్యతగా ఉండాల్సిన థార్ రోడ్లు లారీల ఓవర్ లోడ్ కారణంగా కొద్ది రోజులకే ధ్వంసం అవుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం మానేశారు. పరిమితికి మించి రోడ్డుపై బరువు పడటం వలన రోడ్లు కుంగి పోతున్నాయని, ఫలితంగా గుంతలు పడి రోడ్డు గతుకుల రోడ్డుగా మారి ప్రమా దాలు జరుగుతున్నాయి. బండ రాళ్ళ లోడ్‌తో వెళ్ళే క్రమంలో సమీపంలో ఎప్పుడు ప్రమా దాలు జరుగుతాయో అని మండల ప్రజలు భయ పడుతున్నారు. బండలను లారీల్లో తరలించే క్రమంలో భాగంగా ఎటువంటి గొలుసులతో గానీ రక్షణతో తీసుకువెళ్ళకుండా నిర్లక్ష్యంగా వాహనాల్లో తరలి స్తున్నారు. నిత్యం వందలాది వాహ నాలు నడిచే ఈ ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడటం వలన తరుచు ప్రమాదాలు జరుగు తున్నాయని, సంబంధిత అధికారులు



వెంటనే ఓవర్‌లోడ్‌తో వెళుతున్న లారీలపై తగు చర్యలు తీసుకోవాలని డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ ఆరోపిస్తున్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమిస్తుందని ప్రవీణ్ హెచ్చరి స్తున్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>



ఈ నెల 29,30 తేదీలలో హైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర ద్వితీయ మహాసభలకు సంబందించిన కరపత్రాన్ని శాసనసభ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్ గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం,సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఈ సంఘం రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యాక్షుడు పులిపలుపుల ఆనందం, హెచ్‌యూజే అధ్యక్షుడు ఈ.చంద్రశేఖర్,నాయకులు రాజశేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుడు సంతోష్‌కు ఆర్థికసాయం

<u>గొల్లపల్లి,ప్రభాతవార్త :</u>

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన నాగుల సంతోష్ ఉపాధికోసం దుబాయ్ వెళ్లి అక్కడ దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగి రెండు కాళ్లు విరిగాయి.సంతోష్ ఆర్థికంగా ఇబ్బందిలో ఉన్న పరిస్థితి తెలుసుకున్న కిష్టంపేట గ్రామ పంచాయితీ కో ఆప్షన్ సభ్యుడు,ధర్మపురి తెరాసా యూత్ నాయకుడు రామ్‌చందర్ రెడ్డి గురువారం అతని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యం చెప్పి తనవంతుగా రూ.5 వేలు అందించి మానవత్వం చాటుకున్నాడు.వెంట ఎస్సార్పీ సేవ సమితి గ్రూప్ అడ్మిన్ రమేష్‌రెడ్డి,రాచకొండ శ్రీనివాస్,రేవెల్లి సూర్యగౌడ్ ఏనుగుల మహేష్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలి

### అలసత్వం వహించిన అధికారులుపై చర్యలు

### మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>



జగిత్యాల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అలాగే పనులలో అలసత్వం కానీ,నాణ్యత లోపాలతో నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ పేర్కొన్నారు.10వ వార్డు లింగంపేటలో 14 ఎఫ్‌సి నిధులతో వేస్తున్న సిసి రోడ్‌ని పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసు కుంటామని,పనులను నాణ్యతతో పూర్తి చేయాలని,సకాలంలో పనులని పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశించారు.సిసి రోడ్ వెడల్పు,మందముల కొలతలను పరిశీలించారు.వెంట స్థానిక కౌన్సిలర్ సిరికొండ భారతి,వొద్ది శ్రీలత,డిఈ రాజేశ్వర్,వర్క్ ఇన్స్పెక్టర్,నాయకులు లక్ష్మణ్, రమేష్, శ్రీనివాస్, ప్రవీణ్,ఉదయ్, దేవేంధర్, దామోధర్,తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# సమ్మెకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**- విధుల్లో చేరుతున్నట్లుగా తాహసీల్దార్‌కు వీఆర్ఏలు లేఖ అందజేత**

మంథని - ప్రభాతవార్త



తమ సమస్యల సాధనకోసం రాష్ట్రవ్యాప్తంగా గత 80రోజులుగా తాము చేస్తున్న సమ్మెకు అన్నివర్గాల నుండి సంపూర్ణ మద్దతు లభించిందని తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి మండల వీఆర్ఏల పక్షాన కృతజ్ఞ తలు తెలియజేస్తున్న ట్లు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు పంగ శ్రావణ్ తెలిపారు. గురువారం తాహసీల్దార్ బండి ప్రకాశ్‌ను కార్యాలయంలో కలిసి వీఆర్ఏలు సమ్మెవిరమించి విధుల్లో చేరుతున్నట్లుగా లేఖను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని మండలంలో 57మంది వీఆర్ఏలు గత 80 రోజుల నుండి సమ్మెచేస్తున్నామని తమ డిమాండ్లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సానుకూలంగా విని స్పందించారని చర్చలు సఫలం కావటంతో సమ్మెను విరమించినట్లుగా ప్రకటించటం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే 57మంది వీఆర్ఏలు విధుల్లో చేరుతున్నట్లుగా వారు ప్రకటించారు. తాము 80రోజులుగా చేసు న్న సమ్మెకు ఆర్థికంగా, మానసికంగా మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు లక్షణ్, తిరుపతి,గట్టయ్య, రాజశేఖర్, మల్లేశ్, రాజేందర్, రంజిత్, కృష్ణ, రాధ, తిరుమల, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో సంకష్టహార చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

మంథని - ప్రభాతవార్త



ప్రతినెలలో ఒకసారి వచ్చే సంకటహార చతుర్థి పర్వదినం మంగళవారం రావటంతో మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. గురువారం ఉదయం నుండి పట్టణం లోని శ్రీ మహాగణపతి దేవాలయంలో భక్తులు తెల్లవారుజామునుండే గణపతి దేవాలయానికి చేరుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్థానిక తమ్మిచెరువుకట్ట వీధిలో ఉన్న శ్రీ మహాగణపతి దేవాలయానికి ఎంతో విశిష్టత సంతరించుకుంది. సంకటహార చతుర్థి పర్వదినం రోజున గణపతిదేవాలయంలో పూజలు చేసి 121మోదుకలను సమర్పించటం ఎంతో మంచిదని భక్తులు భావిసా_రు. అదేవిధంగా సంకటహార చతుర్థి సందర్భంగా మంథని పట్టణానికి చెందిన వారే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు కూడ ఇక్కడి వచ్చి పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా సంకటహార చతుర్థి దీక్ష పట్టిన వారు రాత్రి చంద్రున్ని చూసి భోజనం చేయటం సాంప్రదాయం. సంకటహార చతుర్థి సందర్భంగా స్వామివారిని అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవాలయం పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము ఆలయంలో భక్తు_లకు ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడిని సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన పిల్లల డాక్టర్ గంగాసాగర్‌ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి గురువారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ డా.గంగాసాగర్ ఇంకా ఉన్నత స్థానంలో ఉండాలని అలాగే ఈ ప్రాంత ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ, మండలాధ్యక్షులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు కొమ్ముల సంతోష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యూనిమోని ఫైనాన్షియల్ సర్వీసులు ప్రారంభం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలో యూనిమోని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీ సిఇఒ కృష్ణన్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ సర్వీసులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ విదేశీ ప్రయాణాలకు టికెట్‌లు బుకింగ్ సౌకర్యాలు, బంగారంపైన అతి తక్కువ వడ్డీ రేటుకే ఋణాలు అందిస్తున్నామని ఇట్టి సదావకాశాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, కష్టమర్లు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో పంటల నమోదు పరిశీలన

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం వ్యవసాయ సహాయ సంచాలకులు దండ రమేష్ పంటల నమోదు వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయా సహాయ సంచాలకులు మాట్లాడుతూ వరిపంట ప్రస్తుతం శాఖీయోత్పత్తి దశ నుండి ఈనిక దశలో ఉంది. ఈనిక దశలో ఉన్న వరిపంట ముఖ్యంగా కాలువల కింద సాగు చేసిన పంటలలో ఎక్కువగా సుడిదోమ ఆశించే అస్కారం ఉందని పొలంలో ముందుగా నిల్వ ఉన్న నీటిని తీసివేసి దోమ ఉధృతి ఉందో లేదో గమనిస్తు ఉండాలన్నారు. ఒక దుబ్బుకి 15నుండి 20సుడి దోమలున్నట్లయితే ఒకసారి పైమెట్రోజన్ 0.6గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. 2 కంకులు ఏర్పడే దశలో ఉన్న వరిలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని నివారణకు ఒకసారి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వరిపంట పూర్తిగా ఈనిన తర్వాత ఒకసారి స్పైరోమెసిఫెన్ 1మి.లీ+ప్రోపికొనజల్ 1మి.లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవడం వల్ల గింజమచ్చ తెగులు, కంకినల్లి అదుపు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి లావణ్య, మల్లాపూర్ గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ దబ్బా రమేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ సభ్యులకు అధునిక పద్ధతులపై అవగాహన కల్పించాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మహిళా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు అధునిక పద్ధతులపై అవగాహన కల్పిం చాలని మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్ మండలాల ఎపిఎం, సిసిలకు డిఆర్డీఒ సుధీర్ సూచించారు. గురువామం మెట్‌పల్లి మండల సమాఖ్య కార్యాలయంలో బ్యాంక్ లీకేజి ఋణాలు, మహిళా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు, ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు మొదలైన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల్లోని ప్రతి మహిళ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుని ఆర్థిక స్వాలంబన సాధించే విధంగా కృషి చేయాలన్నారు. మహిళల స్వసక్తిగా ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా ప్రతి ఒక్క యూనిట్‌పై అవగాహన కల్పించాలని మెట్‌పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథలాపూర్ మండలాల ఎపిఎం, సిసిలకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిపిఎం వెంకటేష్, ఎపిఎంలు విమోచన, హుస్సేన్, శంకర్, రాజేష్, సిసిలు వెంకటరమణ, లక్ష్మిరాజం, అశోక్, సూరయ్య, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## బీసి యువతకు ఉచిత ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీసి సంక్షేమ శాఖ అధ్యక్షులు గాజుల నాగరాజు గురువారం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని బీసి నిరుద్యోగ యువతకి మార్కెటింగ్,రిటైల్ అమ్మకం,ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్,రిఫ్రిజిరేటర్,ఏసి రిపేర్ కోర్సులలో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించే ఉచిత ఉపాధి శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు బిసిఐసిఐ అకాడమీ స్కిల్ నాంపల్లి హైదరాబాద్‌నందు ఈనెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి కల్పించబడును.మిగితా వివరాలకు 9912111129, 9989289569 నంబర్లలో సంప్రదించాలని,జగిత్యాల జిల్లా బీసి సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## దీన్ దయాళ్ స్పార్ష్ యోజన పరీక్షలో 'జ్యోతి విద్యార్థుల ప్రతిభ'

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 7వ తరగతి విద్యార్థులు లాస్యప్రియ,నిఖిలేష్,6వ తరగతి విద్యార్థులు సుబియా అఫ్రా,మనీషాలు డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్స్ వారు 2022 అక్టోబర్ 11 రోజున నిర్వహించిన దీన్ దయాళ్ స్పార్ష్ యోజన లెవెల్-1 పరీక్షలో ప్రతిభ కనబరిచి లెవల్-2 కి ఎంపిక కాగా,ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లింగంపేట పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని 10వ వార్డు లింగంపేటలోని యుపిఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో,పిల్లలతో భోజనం మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారంగా విద్యార్థులకు భోజనాలు పెట్టాలని సూచించారు. ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని, తీసుకోస్తే పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు.వెంట కౌన్సిలర్స్ సిరికొండ భారతి,వొద్ది శ్రీలత,వార్డు ప్రజలు, ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు. ప్రజలు, ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు అవగాహన ఉన్నంత వరకు సైబర్ నేరాలపై అందరికీ అవగాహన కల్పించాలి

## - పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



సైబర్ మోసాలపై అవగాహన ఉన్నంత వరకు బంధువులకు, తెలిసిన వారికి విద్యార్థులు అవగాహన కల్పించాలని పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ అన్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రినిటి ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, ఇవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతి యువకులు సెల్‌ఫోన్, లాప్ టాప్స్ లలో ఇంటర్నెట్‌ను విపరీతంగా వినియోగిస్తున్నారని, ఇలా వినియోగించే వారు ఎక్కువగా సైబర్ క్రైమ్ బారీన పడుతున్నారని, తప్పకుండా వీరందరికీ సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన ఉన్నంత వరకు మిత్రులకు, కుటుంబ సభ్యులకు, గ్రామ పెద్దలకు సైబర్ క్రైమ్ బారీన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తపాలా బీమాతో కుటుంబానికి ధీమా పోస్టల్ మేనేజర్ నాగరాజు

రామగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



తపాలా భీమాతో కుటంబంకు ధీమా ఉంటుందని ప్రతి ఒక్కరు రూ. 399తో తపాలా బీమాను నమోదు చేయించుకోవాలని పెద్దపల్లి పోస్టల్ (ఐపీపీబి)మేనేజర్ నాగరాజు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమ ఆధ్వర్యంలో తపాలీ బీమా నమోదు క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పోస్టల్ ఐపీపీబి మేనేజర్ మాట్లాడుతూ తపాలా శాఖ ఆధ్వర్యంలో రూ. 399, 299రూపాయలకే 18సంవత్సరాల వయస్సు నుంచి 65సంవత్సరాల వయస్సు వారు అర్హులని అన్నారు భీమాతో రూ.10లక్షల ధీమాతో పాటు తదితర ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. అనతరం గ్రామంలోని ప్రజలకు అకౌంట్లు ఓపెన్ చేసిన వారు పలువురికి తపాలా భీమాను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం నరేంద్ర చారీ, బీపీఎం వనం రవీందర్ రావు, మైదం శ్రీనివాస్, ఆర్ శీరీష, ఎన్.సుస్మిత, శ్రీనివాస్, చాంద్‌సాషా, గ్రామా సెక్రటరీ రమ్య, ఏఎన్ఎం,ఆశ వర్కర్లు, తదితరులున్నారు.

## ఇంటిపన్నులు తగ్గించాలని సంతకాల సేకరణ

చొప్పదండి ప్రభాతవార్త



మున్సిపాల్టీలలో రాష్ట్రప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని బిజేపి పట్టణశాఖ అధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సంతకాలను సేకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సంతకాల సేకరణ ప్రతులను పంపిస్తామని తెలిపారు. పెరిగిన పన్నులను తగ్గించేవరకు అందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణగౌడ్, బిజేపి పట్టణశాఖ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, తాడూరి రామకృష్ణ, తాటిపెల్లి సంతోష్, తాడూరి శివకృష్ణ, వడ్లూరిసుధాకర్, పుదరిశీనివాస్, పానుగంటిసాయి పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనుల పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు మన బడి అభివృద్ది పనులను గురువారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు వైద్యాధికారి గోపాల క్రిష్ణ మూర్తి పరిశీలించారు. మండలంలోని బతికపల్లి, సుద్దపల్లి, మద్దులపల్లి, వెంగళాయిపేట, నంచర్ల ఆయా గ్రామాలోని పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, నేరేల్ల హారిక, విద్యాకమిటి చైర్మన్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

ఎలిగేడు,ప్రభాతవార్త



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన సామనపల్లి మహేష్ మృతి చెందడంతో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి క్వింటల్ బియ్యాన్ని అందించారు. చీమలపేటలో రాణవేణి సతీష్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 2000 రూపాయలు 50 కిలోల బియ్యాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

## ప్రకృతి వనాన్ని పర్యవేక్షించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని తొగరుమామిడికుంట లో ఏర్పాటు చేసిన ప్రకృతి వనాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి మున్సిపల్ కమీషనర్‌శాంతికుమార్‌లు పర్యవేక్షించారు. ఈ మేరకు ప్రకృతి వనంలోని చెట్ల ఎదుగుదల పరిశీలించారు. చెట్లు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రతి ఇంట్లో ప్రకృతి వనంలా చెట్లను పెంపు చేస్తే స్వచ్ఛమైన గాలి రావడంతోపాటు అనారోగ్య సమస్యలు ఉత్పన్నంకావని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మలుపు తిరిగిన మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎంపిక?

## - చైర్మన్‌గా ఏనుగుల శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త



చందుర్తి - రుద్రంగి మండలాలను కలిపి ఉన్న రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నామినేటెడ్ ఎంపిక మలుపు తిరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కాలపరిమితి ముగియడంతో నూతన పాలకవర్గం నియామకానికి కసరత్తు జరగడంతో చైర్మన్ కోసం టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ మాజీ అధ్యక్షులు మరాఠి మల్లిక్, కట్టలింగంపేట గ్రామానికి చెందిన ఏనుగుల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్యలు పోటీపడగా ఇందులో మరాఠి మల్లిక్ పేరు తెరపైకి వచ్చింది. చివరి నిమిషంలో మళ్లీ మల్లిక్ పేరును ప్రక్కన పెట్టి ఏనుగుల శ్రీనివాస్ పేరును పార్టీ అధిష్టానం ప్రతిపాదించింది. దీంతో మల్లిక్ ఆశలు నిరాశలు అయ్యాయి. వైస్ చైర్మన్‌గా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కంటే రెడ్డిని ప్రతిపాదించినట్లు సమాచారం. వీరితో పాటు మరో 12 మందిని డైరెక్టర్ల కోసం ఎంపిక చేశారు. మార్కెట్ కమిటీ పాలక మండలి కోసం తెలంగాణ ఉద్యమకారుడు మంత్రి కేటిఆర్ ఆశీస్సులు పొందిన ఫలితం లభించలేదు. డైరెక్టర్ల ఎంపికలో కూడా అసలైన ఉద్యమకారులకు న్యాయం జరగలేదని మండలంలో చర్చ జరుగుతుంది. కొత్తగా పార్టీలో చేరిన వారికి అవకాశం ఇవ్వడం పట్ల పార్టీ సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారు. ఏది ఏమైనా పలు మలుపులతో మార్కెట్ కమిటీ పాలక మండలి ఎంపిక దస్త్రం ఆమోద ముద్ర కోసం ప్రభుత్వం వద్దకు చేరింది. వారం రోజుల్లో మార్కెట్ కమిటీ పాలకవర్గం జాబితా రానుంది. పాలకవర్గంలో చోటు లభించిన వారు సంతోషంలో..రానివారు నిరాశలో ఉన్నారు.

## అక్రమ లేఅవుట్‌ల హద్దురాళ్లు తొలగింపు...

వేములవాడ, ప్రభాతవార్త



వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లిలో అక్రమ లే అవుట్‌ల హద్దురాళ్లను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌రావు తెలిపారు. గ్రామంలోని సర్వే నెంబర్ 03, 161, 163, 166, 320 మరియు 321లో పలు అక్రమ లే అవుట్‌ల వెంచర్‌లను గుర్తించి వాటి హద్దురాళ్లను తొలగించినట్లు తెలిపారు. అక్రమ వెంచర్ల లే అవుట్‌లలోని ప్లాట్లను కొనడం కానీ అమ్మడం కానీ చట్టరీత్యా నేరం కాబట్టి ప్లాట్లను కొనడం అమ్మడం చేయవద్దని, నిబంధనలు ఉల్లంఘించినచో వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వారి వెంట టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# వీఆర్ఏల సమ్మె విరమణ

రామగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

రామగిరి మండలంలోని తాసీల్దార్ కార్యలయం ముందు వీఆర్ఏలు గత 80రోజులుగా నిరవధికంగా తమ సమస్యల సాధన కొరకు సమ్మెను చేస్తున్న క్రమంలో బుధవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ సోమేష్ కుమార్‌తో వీఆర్ఏల రాష్ట్ర జేఏసీ నాయకులు జరిపిన చర్చల్లో ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగిందని రామగిరి వీఆర్ఏల జేఏసీ నాయకులు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకుల ఆదేశాల మేరకు సమ్మెను విరమించడం జరిగిందని అన్నారు. వీఆర్ఏలు విధుల్లో చేరుతున్నట్లు రామగిరి తాసీల్దార్ రాంమోహన్‌కు విన్నవించామని వారు తెలిపారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల వీఆర్ఏలు కట్ట బానయ్య, కుమార్, సంకీర్తన, శారద, మల్లేష్, శివ, సన్నీ, శైలజా, నారాయణలున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తిమ్మాపూర్,ప్రభాతవార్త

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన అనవేని కవితకు వైద్యఖర్చుల నిమిత్తం మంజూరైన 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గురువారం సర్పంచ్ బొజ్జ తిరుపతి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఖమ్మం కృష్ణ,రైతు బంధు సమితి అధ్యక్షుడు భూమ సదానందం, వెంగళ ఎల్లేష్,ఓదెల రమేష్,మంథని సంపత్,ఈర్ల కొమురయ్య, అనవేని రాములు,గుంటి కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

# నల్లనేలకు పచ్చ తోరణం

**మొదటిపేజీ తరువాయి...**

దీంతో సింగరేణి తన ఉత్పత్తికి సహకారం అందించిన అనేక ప్రభావిత గ్రామాల్లో విడతల వారిగా లక్షల్లో మొక్కలు నాటడంకు శ్రీకారం చుట్టింది అంతే కాకుండా సింగరేణిలో ఎటు చూసిన పచ్చదనం కనవిందు చేసేలా తీర్చిదిద్దేందుకు అందులో భాగంగా సింగరేణి లోని రామగుండం డివిజన్ల ఆర్జీ3 ఏరియాలోని ఫారెస్ట్ విభాగంలో డిజియం బానోతు కర్ణ నాయక్ తన ప్రత్యేక ప్రణాళికలతో ఆర్జీ3 ఏరియా పరిధిలో నాలుగు సంవత్సరాలుగా పలు విడతల వారిగా పార్కుల, గార్డెన్‌ల ఏర్పాటు, నర్సరీ ఏర్పాటుతో అందులో లక్షల్లో మొక్కల పెంపకం,పార్కుల అభివృద్ధి,అందులో వివిధ రకాల మొక్కలు పెంపకం,హరితహారం కార్యక్రమంను తోడుగా ఉపయోగించుకుంటుంది. దీంతో ప్రభావిత గ్రామాలకు లక్షల్లో మొక్కల సరఫరా చేస్తూ, కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖాదేశాలతో 2020-2021లో వృక్షారోపన్ అభియాన్ కార్యక్రమంలో ఒకే సారి సింగరేణి వ్యాప్తంగా 300 ప్రాంతాల్లో పెద్దపల్లి జిల్లా అడిషినల్ కలెక్టర్ లక్ష్మినారాణతో పాటు అప్పట్టి ఆర్జీ3,ఏపిఏ ఏరియాల జీయం ఐత మనోహర్,ఎన్‌వికె శ్రీనివాస్,సంస్థ ఫారెస్ట్ డిజీయం కర్ణ నాయక్ భారీ స్థాయిలో మంథని జేఎన్‌టీయూ కళాశాల పక్కన గల సింగరేణి స్థలంలో,కోల్ కారిడల్ రోడ్డు ఇరువైపుల మొక్కలను నాటారు.అవి ఇప్పుడు వృక్షలుగా మారాయి.దీంతో నల్ల బంగారంను అందించే ప్రాంతం, కోల్ కారిడల్ రోడ్డు నిత్యం ఆకుపచ్చ తోరణంలా,వివిధ సింగరేణి ఓబి కుప్పలు అటవీడువుగా మారి కనువిందు కలిగింస్తున్నాయి. నిత్యం వివిధ ప్రదేశాలు ప్రయాణికులను అబ్బురపరుస్తోంది.

**చిట్టడవులుగా సింగరేణి ఓబి కుప్పలు:** 1889 సంవత్సరంలో ఇల్లెందు సమీపంలోని సింగరేణి గ్రామం వద్ద తొలి బొగ్గుగనిని తవ్వి బొగ్గు ఉత్పత్తికి శ్రీకారం చుట్టింది సింగరేణి సంస్థ అయితే 39 సంవత్సరాలు అనంతరం సంస్థ 11ఏరియాల్లో విడతల వారిగా బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించి తన సత్తాను చాటుతోంది.అంతే క్రమంలో వాతావరణ కాలుష్య నివరణలను అరికట్టేందుకు సంస్థ సింగరేని వ్యాప్తంగా తదితర ప్రాంతాల్లో మొక్కలను నాటుతూ తన ధైన శైలీలో ముందుకెళ్తుతుంది.అంతే కాకుండా సింగరేని వ్యాప్తంగా ఉన్న 19ఓపెన్ కాస్ట్‌ల తవ్వకాలు జరుపుతున్న ఓబి కుప్పలపై విడతల వారిగా మొక్కల్ని నాటుతూ పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఓబి కుప్పలపై మొక్కలను పెంచుతూ చిట్టడవులుగా తీర్చి దిద్దుతూ కాలుష్యా నివారణకు పెద్ద పీట వేస్తుంది సింగరేణి ఫారెస్ట్ విభాగం.

**వృక్షాలుగా మారినా హరితహారం మొక్కలు:** సింగరేణిలోని రామగుండం డివిజన్ వ్యాప్తంగా ఇప్పట్టికే కోట్ల సంఖ్యాలో మొక్కలను సింగరేణి సంస్థ పరిధిలోని ప్రదేశాల్లో,ప్రభావిత గ్రామాల్లో విడతల వారిగా ఏటేటా నాటుతు వెళ్తుతున్నారు.అదే విధంగా అవి ఏటేటా ఏపుగా పెరిగేదుంకు ప్రత్యేక ప్రణళికలతో ఫారెస్ట్ విభాగం ముందుకెళ్తుంతుంది.సింగరేణి రామగుండం డివిజన్‌లోని ఆర్జీ3 ఫారెస్ట్ విభాగం అందుకు నిదర్శనంగా ఏటేటా నాటిన మొక్కలు వృక్షాలుగా మారి వాతావరణ కలుషిత నివారణను అరికట్టడంకు దోహదపడుతున్నాయి.

**పర్యావరణ ప్రేమికుడు సింగరేణి డైరెక్టర్ బలరాం స్ఫూర్తి:** సింగరేణి సీఎండీ ఆదేశాలు సీఎం తెలంగాణకు హరితహారం అనే నినాదం అదే విధంగా పర్యావరణ ప్రేమికుడు సింగరేణి డైరెక్టర్ బలరాం స్ఫూర్తి అనేక సందర్భాల్లో తానొక్కడే నాటిన ప్రతిసారి కార్యక్రమంలో వందల సంఖ్యాలో మొక్కలను నాటుతూ చరిత్రను సృష్టించారు.ఆయన స్ఫూర్తితో సింగరేణి సంబంధిత ఫారెస్ట్ విభాగం కదలికలు వేగంగా వచ్చాయి. వారి స్ఫూర్తితో నిరంతరంగా కొనసాగిస్తూ పలువురు అధికారులు వివిధ కార్యక్రమాల్లో అనేక మొక్కలను నాటుతూ,వివిధ సమావేశాలు సన్మాన కార్యక్రమాల్లో మొక్కల బహుమానం చేయ్యడం జరుగుతుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సింగరేణి ముందుకెళ్తుంతుంది.

**భలే బలరాం ఒక్కడే వేల సంఖ్యాలో మొక్కలు:** సింగరేణిలో డైరెక్టర్ అయిన బలరాం నాయక్ ప్రత్యేక కృషితో జపాన్ మియావాకీ పద్ధతిలో తక్కువ స్థలంలోనే ఎక్కువ మొక్కల్ని నాటి అవి వృక్షాలుగా ఎదిగేలా చేసి సింగరేణిలో సక్సెస్ చేశారు.2019 జూన్ 5న మొదటిసారి కొత్తగూడెం బంగ్లాస్ ఏరియాలో 105మొక్కలు నాటి సింగరేణి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారు.జూలై 20న శ్రీరాంపూర్‌లో ఓబి కుప్పలపై 1237 మొక్కలు,జైపూర్ ఎన్‌టీపీసీలో 501,ఫైయింక్లైన్‌లో 665 మొక్కలతో పాటు వివిధ ప్రాంతాల్లో నాటిన మొక్కలు ప్రస్తుతం భారీ వృక్షాలు పెరిగాయి.ప్రస్తుతం వాటిపై పక్షులకు,కీటకాలకు నిలయంగా మారడంమే కాకుండా వాటిపై అనేక రకాల పక్షులు గూళ్ళు కట్టుకొని నివాసం ఏర్పాటు చేసుకున్నాయి.ఆయన నాటిని వివిధ ప్రాంతాల్లోని మొక్కలు వృక్షాలుగా మారి చిట్టడవిలా తయారై పక్షలకునిలయంగా మారి కిలకిలారులు పర్యావరణ ప్రేమికులకు ఉత్సహ పరుస్తున్నాయి.

**నాలుగేళ్లలో ఆర్జీ3 ఏరియాలో:** గత నాలుదేళ్లుగా రామగిరిమండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఫారెస్ట్ విభాగంలోని ప్రస్తుత డిజియం బానోతు కర్ణ నాయక్ ప్రత్యేక శ్రద్ధతో ఏరియా పరిధిలో సుమారుగా 2019లో 192350, 2020లో 181200, 2021లో 202220, 2022లో 21425, సంస్థ ఓబి కుప్పలపై,వివిధ ప్రాంతాల్లో అదే విధంగా మంథని పట్టణంలో సామాజిక దృష్టితో(సిఎస్ఆర్) 45000 వేల మొక్కలను నాటారు. ఆర్జీ3 ఏరియాలో నర్సరీని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 3 లక్షలపై మొక్కల పెంపకంను చేపడుతున్నారు. అదే విధంగా ఇప్పట్టి వరకు అందులో 10లక్షలపై మొక్కలను పెపకం చెప్పాట్టారు. అదే విధంగా రెండు పార్కులు ఏర్పాటు జరిగాయి. అందులో వివిధ పూల మొక్కలతో పాటుగా,పార్కుకు వచ్చే వారిని ఆహ్లాదపరిచేలా వివిధ మొక్కలను పెంచారు. అదే విధంగా 10గార్డెన్లను ఏర్పాటు చేశారు. గత నాలుగేళ్లలో సింగరేణి గునుల ప్రాంతాలతో పాటు ప్రభావిత గ్రామాల్లో వివిధ మొక్కలు సుమారుగా మొత్తం 8లక్షలపైగా నాటడంమే కాదు. వాటి సంరక్షణకు రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఫారెస్ట్ డిజీయం బానోతు కర్ణ నాయక్ ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తున్నారు.



ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలను సంరక్షించాలి: జీయం తన్నీరు వెంకటేశ్వర రావు



సింగరేణి సంస్థ వ్యాప్తంగా అనేక ప్రదేశాల్లోనే కాదు.వివిధ ప్రభావిత గ్రామాలతో పాటు తదితర పరిసరా గ్రామాల్లో వేల సంఖ్యాలో మొక్కలను నాటడం జరుగుతుంది. అదే విధంగా అనేక గ్రామాలకు సమాజిక బాధ్యతతో (సిఎస్ఆర్) ద్వారా మొక్కలను పంపిణీ చేయ్యడం జరుగుతుంది.ఆ మొక్కలను గ్రామంలోని వారందరూ బాధ్యతో సంరక్షించుకోవాలి.అదే విధంగా రాబోయ్యే భావితరాల భవిష్యత్తుకు స్వచ్ఛమైన వాతావరణం అందిచడంకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా ప్రత్యేక శ్రద్ధతో సంస్థ సీఎండి శ్రీధర్ ఆదేశాలు, డైరెక్టర్లు దిశా నిర్ధేశంతో ముందుకెళ్లడం జరుగుతుంది.సంస్థ చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమైతూ ప్రతి మొక్కను సంరక్షించాలని సింగరేణి సంస్థ ఆర్జీ3 జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వర రావు అన్నారు.

**వృక్ష జాతులను కాపాడటమే లక్ష్యం..డిజియం బానోతు కర్ణ నాయక్**



ప్రసుత్తం అంతరించి పోతున్న వృక్ష జాతులను కాపాడటమే లక్ష్యంగా,అదే విధంగా రాబోయ్యే భావితారాలకు స్వచ్ఛమైనా గాలి,నీరు,వాతవరణం అందిచాడానికి సింగరేణి సంస్థ సీఎండి శ్రీధర్ ఆదేశాలు, డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాం నాయక్, సత్యనారాయణల డైరెక్టర్ల దిశనిర్ధేశంతో పాటు స్థానిక జనరల్ మేనేజర్ల పోద్భలంతో ఆర్జీ3 ఏరియాలో నూతన నర్సరీలను ఏర్పాటు చేయ్యడంతో పాటు వేల సంఖ్యాలో మొక్కలను పెంచడం జరుగుతుంది. అదే విధంగా ప్రతి సంవత్సరం నర్సరీలో పెంచిన మొక్కలను సింగరేణి సంస్థ ఖాళీ స్థలాల్లో, ఓబి డంపింగ్ యార్డ్స్‌పై పెట్టి,ఇతరాత్రా ప్రాంతాల్లో పెట్టి ప్రత్యేక దృష్టితో పెంచడం జరుగుతుంది. సింగరేణి సంస్థ పర్యవరణ పరిరక్షణ కొరకు నిరంతరంగా అహర్నిషలు ప్రత్యేక కృషితో ముందుకెళ్లడం జరుగుతుంది.అంతే కాదు గత ఏళ్ళుగా సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని వివిధ ప్రాంతాల్లో నాటిని మొక్కలు అనేక జీవకోటికి అవాసలుగా మారాయి.అవి ప్రస్తుతం జీవారసులకు అవాసాలుగా ఉపయోగపడతున్నాయి.ప్రతి ఏటేటా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వేల మొక్కలు నాటుతూ అంతరించి పోతున్న వృక్ష జాతులను కాపాడటమే లక్ష్యం ముందుకెళ్లడం జరుగుతుందని ఆర్జీ3 పారెస్ట్ డిజీయం బానోతు కర్ణ నాయక్ అన్నారు.

## రామగుండం ప్రజల సమస్యల పరిష్కారానికి సాయశక్తుల కృషి

**- సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో ముందుంటా**

**- ప్రజలు ఆదరించాలి - ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తన సాయశక్తుల కృషి చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రామగుండం నియోజక వర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, హామీలపై ఆయన వివరించారు. ఐఎన్‌టియుసి యూనియన్ పక్షాన సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడటం జరుగుతుందని అన్నారు. రామగుండం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తానని, గోదావరిఖనిలో రాజీవ్ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణం కోసం కృషి చేస్తానని, పాలకుర్తి, అంతర్గాం మండలాలకు ఎల్లంపల్లి నుంచి సాగు, తాగునీటికై కృషి చేస్తానని, వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తానని, మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. గోదావరిఖనిలో ఇఎస్ఐ ఆసుపత్రికి, మహిళా పోలీస్ స్టేషన్ నిర్మాణానికి, మైనింగ్ కాలేజీ స్థాపనకు కృషి చేస్తానని అన్నారు. అంతేగాకుండా సింగరేణి కార్మికుల కోసం గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం అమలు కాని డిమాండ్లను వెంటనే అమలు చేయిస్తామని, కాంట్రాక్టు కార్మికులకు




హైపవర్ వేతనాలు చెల్లించి, కాంట్రాక్టు కార్మికుల గృహ అవసరాలు కల్పిస్తాని, కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యం కల్పించి, వారి పిల్లల విద్య కోసం సింగరేణి స్కూల్స్ ఓపెన్ చేసి విద్యావకాశం కల్పిస్తామని అన్నారు. సింగరేణి కార్మికుల కోసం అదనంగా 10వేల కొత్త క్వార్టర్స్ నిర్మించేలా అందులో 50శాతం ఆర్జీ రీజియన్ పరిధిలో నిర్మించేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకు వస్తామని అన్నారు. రామగుండం ప్రజలు తనన ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నర్సింహ రెడ్డి, పి.ధర్మపురి, లక్ష్మిపతి గౌడ్, సదానందం, భూమయ్య, ట్రైసన్ శ్రీనివాస్, ఎన్.సాగర్, జగన్మోహన్, మనోహర్, తాటి రాజయ్య, పోలు మహేష్ తదితరులున్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా వైద్య శిబిరం

**- వైద్య పరీక్షలు చేయించుకున్న గ్రామస్తులు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 3వ రోజు వైద్య శిబిరం, గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం కార్యక్రమాలు తంగళపల్లి మండలంలోని రాళ్ళపేట గ్రామంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నేరెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు సంబంధించిన ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ బ్లెస్సిలు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ శిబిరంలో 72 మంది గ్రామస్తులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే పక్షవాతం, గుండె సంబంధిత సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి ఆరోగ్యాని ్న కాపాడుకోవాలని డాక్టరు ్లు సూచించారు. అనంతరం గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం ద్వారా గ్రామం యొక్క స్థితిని, సాంఘీక, ఆర్థిక స్థాయిని, సహజ వనరులను అభివృద్దిని గ్రామ ప్రజలకు, రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ డా.టి. ఉమామహేశ్వరి, సర్పంచ్ పర్శరాములు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డా.జె.రాజేందర్, డా.పి. మాధవి, దత్తత గ్రామ ఇంచార్జి అధికారులు డాక్టర్ సంపత్, డా.సునందిని, డా.సతీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి: ఎంపీపీ పడగల మానస



**తంగళపల్లి, ప్రభాతవార్త :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని ఎంపీపీ పడగల మానస అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ చెక్కుల మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంకారపు అనిత, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, టిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మోర నిర్మల, సీనియర్ నాయకులు వెంగళ రమేష్, మండల యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేరెళ్ల అనిల్‌గౌడ్, మండల యువ నాయకులు భీముని అరవింద్, యూత్ కోశాధికారి బండారి మల్లికార్జున్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పదకొండైనా పత్తాలేని అధికారులు

- గంటల తరబడి ప్రజల పడిగాపులు - ఇష్టారాజ్యంగా రెవెన్యూ అధికారుల విధులు
- మండలానికి కలెక్టర్ వస్తుండని తెలిసిన అలస్యం - నిత్యం అలస్యంగానే విధులకు
- చర్యలు తీసుకోని ఉన్నతాధికారులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** నిత్యం ఆయా అసరాల పై వందల సంఖ్యలో ఇతర గ్రామల నుంచి తహసీల్దార్ ఆఫీస్‌కు వస్తుండగా, అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇప్పటికే రోడ్లు సరిగ్గా లేక, బస్సు సౌకర్యాలు లేక అవస్థలు పడుతూ వచ్చిన మండల ప్రజలకు రెవెన్యూ అధికారులు ఆఫీస్‌కు అలస్యంగా రావడంతో అవస్థలు పడాల్సిన నెలకొంది. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11.10 నిమిషాలు గడుస్తున్న ఒక్క అధికారి ఆఫీస్‌కు రాలేదు. దీంతో ఆఫీస్‌కు వచ్చిన ప్రజలకు ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. అధికారుల కోసం ప్రజలు పడిగాపులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మండలానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వస్తుండనే సమాచారం ఉన్నప్పటికి అధికారులందరూ రాకపోవడం విశేషం. ఆఫీస్‌లో నిత్యం భూపట్టాల రిజిస్ట్రేషన్, ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతర అవసరాల కోసం వచ్చే ప్రజలకు అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఆఫీస్‌లో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు ఎవ్వరూ లేకపోవడంతో కుర్చీలు కనిపించారు. ఉదయం 11.20 నిమిషాలకు ఒకే సారి కారులో అధికారులు ఆఫీస్‌కు వచ్చారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, రెవెన్యూ అధికారులు సమయపాలన పాటించి,మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించేలా చర్యలు తీసుకోవాలనీ మండల ప్రజలు కోరుతున్నారు.

## నేడు మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా మహాసభలు

- సిఐటీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ హాజరు
- జగిత్యాల జిల్లా కార్యదర్శి సులోచన వెల్లడి





**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి జిల్లల వారీగా మిడ్డే మిల్క్ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభలు నిర్వహిస్తున్నామని జగిత్యాల జిల్లా సిఐటీయూఐసి కో-కన్వీనర్,మధ్యాహ్నం భోజనం కార్మికుల జిల్లా కార్యదర్శి ఇందూరి సులోచన తెలిపారు.గురువారం సులోచన జగిత్యాలలో మాట్లాడుతూ ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా మహాసభలు శుక్రవారం దేవిశ్రీ గార్డెన్లో నిర్వహిస్తున్నామని ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ హాజరవుతున్నారని సులోచన తెలిపారు.బడి ఈడూ పిల్లలను బడిబాట పట్టించేందుకు వాళ్లకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించిన ప్రభుత్వం వండే కార్మికులకు మాత్రం చాలీచాలని వేతనాలు ఇవ్వడం సరైంది కాదన్నారు.మధ్యాహ్నం వండే కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని సులోచన డిమాండ్ చేశారు.మహాసభలకు జిల్లాలో మధ్యాహ్న భోజన వండుతున్న కార్మికులందరు హాజరుకావాలని సులోచన కోరారు.

# వంట నిర్వాహకులను మార్చాలని తల్లిదండ్రుల నిరసన

- మధ్యాహ్న భోజనంలో పురుగులు
- ఆరోపించిన విద్యార్థులు... ఆగ్రహించిన తల్లిదండ్రులు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** బదనకల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చాయని ఆరోపించిన విద్యార్థులు ఆ రోజు సరిగా భోజనం చేయకుండా సాయంత్రం ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు చెప్పడంతో ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కస్తూరి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి అంతా కలిసి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కోనేటి రవిని జరిగిన సంఘటనపై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచిస్తూ పై అధికారులు స్పందించి వంట నిర్వాహకులను మార్చేంత వరకు స్కూల్లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయరని అందరూ ఇంటి వద్ద నుండే టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటారని ఖరాఖండిగా తేల్చి చెప్పి ప్రధానోపాధ్యాయుడికి వినతిపత్రం అందజేశారు. ఇలాంటి సంఘటనలు ఈ స్కూల్లో కొత్త కాదని గతంలో కూడా అనేక సార్లు జరిగాయని ఆరోపిస్తూ ఈ సంఘటనకు నిరసనగా విద్యార్థులను మధ్యాహ్నం ఇంటికి పంపిస్తున్నామని తెలిపారు. వారే స్వయంగా బడిగంట కొట్టి స్కూల్‌లో నుండి విద్యార్థులను పంపించేశారు.

**పదహారేళ్లుగా విద్యార్థులకు సేవలు చేస్తున్నాం...:** ఈ విషయంపై స్పందించిన వంట నిర్వాహకులు గత పదహారు సంవత్సరాలుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో చాలీచాలని జీతంతో బిల్లులు సమయానికి వచ్చినా రాకున్నా వంట చేస్తూ సేవలందిస్తున్నామని పొరపాటున ఒక్క పురుగులు భోజనంలో వచ్చి ఉంటాయని మళ్ళీ ఇలా జరగకుండా చూసుకుంటామని తెలిపినా ఈ రోజు మమ్మల్ని వంట చేయకుమన్నారని కోసిన కూరగాయలు పక్కన పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు..

**పురుగును విద్యార్థులు చూపించింది వాస్తవమే...:** పూర్తి సంఘటనపై ప్రధానోపాధ్యాయుడు రవిని వివరణ కోరగా విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చాయని పీఈటీ దృష్టికి తీసుకురాగా తను నాకు చెప్పారని అది వాస్తవమే అని గ్రహించి వంట నిర్వాహకులను హెచ్చరించడం జరిగిందని ఇలా పలుమార్లు జరగడం వల్ల మేము చదువులు చెప్పాలో వంటలను పర్యవేక్షిస్తూ వుండాలో అర్థం కావడం లేదని పై అధికారుల దృష్టికి విషయం తీసుకెళతానని సాధ్యమైనంత త్వరగా సమస్యకు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. మధ్యాహ్నం స్కూల్ బంద్ చేస్తున్నారా అని అడుగగా విద్యార్థులు ఇంటికి వెళ్ళి తిని రావడానికి సమయం సరిపోదని విద్యాకమిటీ, విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల విద్యార్థులను ఇంటికి పంపిస్తున్నామని తొమ్మిది, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంటికి వెళ్ళి భోజనం చేసి స్కూల్‌కు రావాల్సిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ అనగోని రాణి, బదనకల్ ఉపసర్పంచ్ కస్తూరి కార్తీక్ రెడ్డి, వెంకట్రావుపల్లె ఉపసర్పంచ పెంజర్ల తిరుపతిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు జెల్ల నర్సింలు, పద్మారెడ్డి, కిషన్, కస్తూరి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## లింగంపేట చెరువును పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేస్తాం

- మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ లింగంపేట చెరువు వద్ద టియుఎఫ్ఐడిసి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ లింగంపేట్ చెరువు వద్ద ట్రీపార్కు పనులు వేగవంతం చేయాలని,బతుకమ్మ ఐడల్ ఏర్పాటు చేసామని,చెరువు వద్దకు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా చిన్న పిల్లలకి ఆట వస్తువులు ఏర్పాటు చెయ్యాలని, వాకర్స్ కొరకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసే విధంగా పనులు చేపట్టాలని,పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సహకారంతో పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని పట్టణ ప్రజల అవసరాల మేరకు పట్టణంలో ట్రీపార్కులు ఏర్పాటు చేస్తూ చెరువులు అభివృద్ధి పరుస్తున్నామని,పట్టణ ప్రజల సహకారంతో అభివృద్ధి సాధ్యమని,కావున ప్రజలు సహకరించాలని తెలిపారు.వీరి వెంట కమిషనర్ గంగాధర్,స్థానిక కౌన్సిలర్ వొద్ది శ్రీలత రామ్మోహన్,జుంబర్తి రాజుకుమార్,అంతర్గాం సర్పంచ్ నారాయణ,డిఈ రాజేశ్వర్,ఈఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్స్,నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షణ చట్టాన్ని అమలు చేయండి

- విశ్వహిందూ పరిషత్ గోరక్షణ - విభాగ్ ప్రముఖ్ రాధకృష్ణారెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గోరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలుపర్చి గోవులను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ గోరక్షణ విభాగ్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి అధికారులను కోరారు.రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలో ఇతర మతస్తులు అక్రమంగా ఆవులను గోవధలకు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు విశ్వహిందూ పరిషత్ గోరక్షణ సమితి నాయకులు అడ్డుకున్నారని ఈ విషయాన్ని జగిత్యాల డిఎస్పీకి తెలియపరిచి సంబందిత ఎస్సై సహాయంతో గోవులను రక్షించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గురువారం జగిత్యాలలో రాధకృష్ణారెడ్డి మాట్లాడుతూ 1977లో గోరక్షణ చట్టాన్ని అంతట అమలుపర్చాలని రక్షణ శాఖ అధికారులను కోరామన్నారు. అంతేకాకుండా వాటి రవాణా విషయంలో ఎలాంటి జాగ్రత్తలు లేకుండా చిన్న వాహనాల్లో అధిక మొత్తంలో గోవులను తరలించడంతో వాటికి గాయాలవుతున్నాయని నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ సంఖ్యలో వాటిని తరలించరాదన్నారు.నిబంధనలు పాటించకుండా గోవులను రవాణా చేసే వారిపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్ట్ అమలు చేయాలని రాధాకృష్ణరెడ్డి పోలీసులకు విజ్ఞప్తి చేశారు.నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసే వాహానాలను సీజ్ చేయాలన్నారు.11 ఆవులను ప్రాణాలను కాపాడామని చెబుతూ ఆ గోవులను తాటిపల్లి గోశాలకు తరలించడం జరిగిందన్నారు.వెంటనే స్పందించిన పోలీస్ శాఖ సిబ్బందికి రాధకృష్ణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బోయిని పద్మాకర్,జిల్లా కార్యదర్శి గజరాజు,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగికి పెన్షన్ ఇవ్వాల్సిందే

- జగిత్యాల జిల్లా తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్
- అధ్యక్షుడు హరి అశోక్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పదవీ విరమణ చెందిన విశ్రాంత ఉద్యోగికి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ నుంచి (ఈపీఎఫ్)పెన్షన్ అందించాల్సిందేనని పి.ఎఫ్ కమీషనర్‌ను హైదరాబాద్ వినియోగదారుల కమిషన్ ఆదేశించిందని జగిత్యాల జిల్లా తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్ పిఎఫ్ ఖాతాదారుల,పెన్షనర్స్ సమాచారం కోసం తెలిపారు. హైదరాబాద్ మణికొండకు చెందిన బొంతపల్లి రమేష్ 1985లో ఏ.పి.హౌసింగ్ కార్పొరేషన్‌లో ఉద్యోగిగా చేరి 2019 లో రిటైర్డ్ అయ్యారు. ప్రతి నెలా ఆయన జీతం నుంచి రూ.1250 పి.ఎఫ్ కట్ అయ్యేది. ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ కోసం ఈపిఎఫ్ అధికారులను సంప్రదించినా వారు స్పందించలేదు.చేసేదేమి లేక ఆయన వినియోగదారుల కమిషన్ను ఆశ్రయించారు.కేసు పూర్వాపరాలను పరిశీలించిన కమిషన్ రూ.5 వేల నష్టపరిహారంతో పాటు రూ.3 వేలు కోర్టు ఖర్చులను అందజేయాలని, అలాగే ఫారం 10డీ ప్రకారం 45 రోజుల్లోగా పెన్షన్ ఇవ్వాలని పిఎఫ్ అధికారులను ఆదేశించినట్లు హరి అశోక్ కుమార్ తెలిపారు.

## మునుగోడులో గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 9,10 వార్డుల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ నామినేషన్ సందర్భంగా తరలిన టిఆర్ఎస్ కార్యకర్తల బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి,గెలుపే లక్ష్యంగా, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో గల 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ ఆధ్వర్యంలో కరీంనగర్‌కు చెందిన మెడికోవర్ ఆసుపత్రి సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి శిబిరాన్ని టిపిసిసి సభ్యులు సంగనభట్ల దినేష్ ప్రారంభించగా ఆసుపత్రి వైద్యులు ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు 200 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే మరికొందరికి ఈసీజీ పరీక్షలు సైతం ఉచితంగా నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చీటి కార్తీక్, డాక్టర్ రమేష్‌లు వైద్య పరీక్షలు నిర్వహించగా, ల్యాబ్ సిబ్బంది ఈసీజీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్యం పట్ల రోగులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ మాట్లాడుతూ తన భర్త లయన్స్ క్లబ్ సభ్యులు సహకారంతో ఇట్టి వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చామని అలాగే కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు వైద్య శిబిరాన్ని నిర్వహించడం కోసం పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల రవీందర్, ఆర్ఎంపి పిఎంపి వైద్యులు సజ్జారావు, లయన్స్ క్లబ్ బాధ్యులు రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నాగరాజు చేయూత

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఓ వ్యక్తి మృతి చెందగా గురువారం బిజెపి పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జీ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు చేయూతనందించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల కార్యదర్శి మొలంగూర్ గ్రామ పంచాయితీ కో ఆప్షన్ సభ్యులు దాసారపు నరేందర్ మాట్లాడుతూ.... మొలంగూర్ గ్రామ పంచాయితీ సఫాయి కార్మికుడు చల్లూరి పోచయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు నాగరాజు ఆదేశంతో 50కిలోల బియ్యాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ బూత్ కమిటి అధ్యక్షులు తమ్మరాజు, గ్రామస్థులు చల్లూరి ఓదెలు, ఎలుకపల్లి లింగయ్య తదితరులు ఉన్నారు.

## గొల్లపల్లి మండలంలో "ప్రపంచ ఆహార దినోత్సవం" కార్యక్రమాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిఫైడ్ రైస్ గురించి తల్లులకు అవగాహన కలిగించి, మహిళలలో, పిల్లల్లో రక్తహీనతకు కారకమైన ఐరన్ లోపాన్ని నివారణకు తగిన చర్యలు గురించి, తల్లి గర్భాశయంలో పెరుగుతున్న పిండం అభివృద్ధి లోప నివారణ, సరైన రక్తకణాలు పెరుగుటకు అవసరమైన పోలీక్యాసిడ్, నాడీ వ్యవస్థ లోపాలకు కారణమైన విటమిన్ బి12 నివారణకు కచ్చితంగా ఫర్టిఫైడ్ రైస్‌ను ప్రతిఒక్క తల్లులు ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, జలజ, ఎఎన్ఎం బుజ్జమ్మ, ఆశవర్కర్స్ హరిమల, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

### - ఎంపీపీ లావణ్య

చందుర్తి, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో యాదవ సంఘం సమీపంలో మండల పరిషత్ నిధులతో హైమాస్ లైట్ ఏర్పాటుకు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో అన్ని గ్రామాలలో మౌళిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థాఇనక సంస్థల బలోపేతానికి ఎంతగానో కృషిచేస్తుందని, ఎస్ఎఫ్‌సి నిధుల ద్వారా స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు హైమాస్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో జడ్పీ నిధులు, మండల పరషత్ నిధుల ద్వారా అన్ని గ్రామాల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఉపసర్పంచ్ తిరుపతి, నాయకులు సిరికొండ శ్రీనివాస్, పులి సత్యం, బైరగోని రమేష్, రాకేష్, గంగాధర్, వార్డు సభ్యులు యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అధికారులు పట్టుకున్నారు. లారీలో 621 బస్తాల్లో మూడు వందల క్వింటాళ్ళ బియ్యాన్ని తరలిస్తుండగా అధికారులు పట్టుకొని సివిల్ సప్లై గౌడ్‌కు తరలించారు. లారీ డ్రైవర్, లారీ ఓనర్ తప్పించుకుని పరారైనట్లు వారు తెలిపారు.

## కళ్యాణ మండపానికి భూమి పూజ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని శ్రీ గుట్టరాజేశ్వర దేవస్థానం సన్నిదిలో ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ.10 లక్షలతో గ్రామంలో మంజూరైన కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో నాయకులు రాజరాజేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జితేంధర్, ఉపసర్పంచ్ రమేష్, ఎంపిటిసి మల్లేశ్వరితిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్, వార్డు మెంబర్, వడ్లూరి తిరుపతి, చంచం ప్రమీల, నాయకులు చుక్క రమేష్, రమేష్‌బాబు, మేడ జనార్ధన్, ఆలయ కమిటీ సభ్యులు, చిక్కుల రమేష్, గాజుల సత్యం, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రుద్రంగి, ప్రభాతవార్త :



అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య గురువారం పంపిణీ చేశారు. రుద్రంగి మండలంలోని వీరుని తండాకు చెందిన గుగులోతు భూపతికి 20 వేలు, మానాల గ్రామానికి చెందిన అల్లూరి గంగుకు 60 వేలు, పిడుగు చిన్న గంగారాంకు 19 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు యేటా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత తెలంగాణ ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. మానాలలోనే అనేక మంది పేదలకు వైద్య సౌకర్యం కోసం మంత్రి ప్రశాంత్‌రెడ్డి, సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను వెనువెంటనే వచ్చేట్లు సహాయం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని రాజేశం, లక్కాకుల రమేష , నరు నాయక్, కొమ్ముల తిరుపతి, కిమ్య, అల్లూరి భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన వీఆర్‌ఏలు

రుద్రంగి, ప్రభాతవార్త :



తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత కొంతకాలంగా సమ్మెబాట పట్టిన వీఆర్‌ఏలు విధుల్లో చేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌తో చర్చల అనంతరం గురువారం విధుల్లో చేరినట్లు రుద్రంగి మండల తహసీల్దార్ భాస్కర్ తెలిపారు. రుద్రంగి మండలంలో విధుల్లో చేరిన వారిలో వీఆర్‌ఏలు సురేష్, రాజలింగం, భూమయ్య, తిరుపతి, జమాలుద్దీన్, నర్సయ్య, గంగు తదితరులు ఉన్నారు.

## మంత్రాలు, మహిమలు బూటకం

### - సైన్స్‌తోనే సమాజాభివృద్ధి

మల్యాల, ప్రభాత వార్త:

మంత్రాలు, మహిమలు బూటకమని, సైన్స్‌తోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ర్యాగింగ్ అంతం - మూడనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థి దశలోనే విద్యార్థులు దశలోనే విద్యార్థులు మూడనమ్మకాలు వీడి సైన్స్ సైనికుడిలా ముందుకు సాగాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దయ్యాలు, భూతాలు మంత్రాల పేరుతో నిలువునా దోపిడి చేస్తున్నారని, విద్యార్థులు ఏది నిజం ఏది అపోహా వాస్తవిక విషయాలను తెలుసుకోవాలని కోరారు. అనంతరం మూఢ నమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శివరామకృష్ణ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గాజుల కుమార్ అనే విద్యార్థికి ఇటీవల ప్రవేశ పరీక్షలో ఎంబిఏ సీట్ రావడం జరిగింది. కళాశాలలో ప్రవేశం పొందడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డురావడంతో, తన పరిస్థితిని గ్రామస్థుల ద్వారా యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డికి వివరించగా స్పందించి తన ప్రతినిధుల ద్వారా 5వేల రూపాయలు పంపించారు. వారి బృందం ప్రతినిధులైన నారాయణ, శ్రీధర్‌తో పాటు తదితరులు విద్యార్థి కుమార్‌కు అందించి ఉదారతను చాటుకున్నారు.

## ప్రభుత్వం చీదర్ల శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధిలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన చీదర్ల శ్రీనివాస్ అనే అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని, రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజా సంఘాల నాయకులు గురువారం చీదర్ల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబానికి 20లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రైతు సంఘం మండల కార్యదర్శి రాపల్లి తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సాగర్ తదితరులున్నారు.

## సిఎస్ హామీతో సమ్మె విరమించిన విఆర్ఏలు

ముత్తారం, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలన్నింటిని నవంబర్ 7లోగా పరిష్కరిస్తామని స్వయంగా సిఎస్ హామీ ఇచ్చినందుకు విఆర్ఎలు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెను విరమిస్తూ విధుల్లో చేరుతున్నామని ముత్తారం మండల విఆర్ఎల అధ్యక్షుడు ముస్కుల శివ కుమార్ తెలిపారు. మండలంలోని 28 మంది విఆర్ఎలు సమ్మెను విరమించి గురువారం విధుల్లో చేరుతున్నట్లు విఆర్ఎలు తహాశీల్దార్‌కు పత్రాన్ని అందజేశారు. సమ్మెకు మద్దతు ప్రకటించిన రాజకీయ నాయకులకు, అధికారులకు, పత్రికా ప్రతినిధులకు, విద్యార్థి సంఘాలకు, సామాజిక కార్యకర్తలకు ధన వ్యాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, జిల్లా కో కన్వీనర్ అంజయ్య, మండల కన్వీనర్లు శివ కుమార్, అయోధ్య రాజేశం, మండలంలోని విఆర్ఎలు మణికంఠ, సదానందం, సారయ్య, రాజు, స్వరూప, నారాయణ, రమేష్, స్వప్న, రామరాజు, రాజయ్య, భూమయ్య తదితరులున్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపిటిసి దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో గల వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రథమ వారికోత్సవం సందర్భంగా స్వామివారికి గురువారం ఎంపిటిసి దొడ్డ గీతా రాణి బాలాజీ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. అడవీ శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, అష్ట అశ్వర్యాలతో, పాడి పశువులతో సుబిక్షంగా ఉండేలా దీవించాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని కేశనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న కోమల తన జన్మదినం సందర్భంగా గురువారం పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ హాజరు కాగా ఆయన చేతుల మీదుగా వాటిని అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వప్న, పాఠశాల చైర్మన్ రాజు, ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు, వార్డు సభ్యులు చుంచు రమేష్, నాయకులు సింగనవేన కుమార్, గాజుల గట్టయ్య, చెప్పరి శివ రాజం, సతీష్ తదితరులున్నారు.

## వకీలుపల్లి గనిని సందర్శించిన డిడిఎంఎస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిని ఎలక్ట్రికల్ డిడిఎంఎస్ లడ్డా గురువారం సందర్శించారు. నేటి నుంచి ప్రారంభమవుతున్న రక్షణ పక్షోత్సవాల సందర్భంగా గనిలో చేపడుతున్న ఎలక్ట్రికల్ రక్షణ పద్ధతులను వారు పరిశీలించారు. పని స్థలాలలో విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు తగు సూచనలు చేశారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, కాలరి మెనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులున్నారు

## అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో పాల్గొన సింగరేణి పట్టు సభ్యుడికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో పాల్గొని వచ్చిన సింగరేణి పట్టు సభ్యుడు భూక్య నాగేశ్వర్ రావును ఘనంగా సన్మానించారు. సింగరేణి ఆర్జీ 2 ఎస్సీ అసోసియేషన్ కార్యాలయంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధరవత్ పంతుల, రామగుండం రీజియన్ వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్, ఆర్జీ 2 ఏరియా లైసన్ ఆఫీసర్ డాక్టర్ కోటేశ్వర్ రావు, ఆర్జీ 3 ఏరియా ప్రెసిడెంట్ డివై మెనేజర్ లావుడియా వినాయక్, ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య కిషన్ నాయక్‌లు ఈ సందర్భంగా భూక్య నాగేశ్వర్ రావుకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అమెరికాలో జరిగిన మైన్స్ రెస్క్యూ పోటీల్లో గిరిజన ఉద్యోగి అయిన భూక్య నాగేశ్వర్ రావును ఎంపిక చేసి పంపించం పట్ల సింగరేణి సంస్థకు గిరిజన ఉద్యోగుల సంఘం తరుపునవారు కృతజ్ఞతలుతెలిపారు

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, క్షయ వ్యాధిపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రి, ప్రభుత్వ ఐటి కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ సమతుల్య, సురక్షిత ఆహారంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా క్షయ వ్యాధి నివారణపై వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృపాబాయి, పివో ఎన్‌టిఇపి డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఆరోగ్య బోధకుడు మధుసూదన్, ఎంపిహెచ్ఇఓ రాజేష్, పిహెచ్ఎన్ జ్యోతి, డిపిపిఎం ఎన్.ప్రభాకర్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస తదితరులున్నారు.

## దళిత రత్న దేవీ లక్ష్మి నర్సయ్యకు ఆత్మీయ సత్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రత్యేక తెలంగాణ కోసం తన పోలీసు ఉద్యోగాన్ని త్యాగం చేసి తెరాసా పార్టీలో చేరి తెలంగాణ వచ్చే వరకు అలుపెరగని పోరాటం చేసిన మాజీ పోలీస్ కానిస్టేబుల్ దళిత రత్న దేవి లక్ష్మినర్సయ్యకు 27వ డివిజన్ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్ గురువారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవి లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ ఉద్యోగం పోయిందన్న బాధ ఉన్నప్పటికీ ప్రజల అభిమానం అనేది అలాగే ఉందని, అలాంటి నాయకులు ప్రేమ అప్యాయతలు తన జీవితంలో మర్చిపోలేనని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్, ఎమ్మెల్యేచందర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలపై సింగరేణి డైరెక్టర్‌కు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సంస్థ డైరెక్టర్ పిపి అండ్ విజిలెన్స్ ఎన్.బలరాంకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నర్సింహారెడ్డి, ధర్మపురి,గుమ్మడి కుమారస్వామి, జాయింట్ సెక్రటరీ లక్ష్మిపతి గౌడ్, సీనియర్ నాయకులు మనోహర్, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ అధ్యక్షులు పవన్ కుమార్ తదితరులున్నారు.

## ఖమ్మంపల్లిలో పోడు భూముల సర్వే చేపట్టిన అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో గురువారం అధికారులు పోడు భూములపై సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్వేలో ఆర్ఐ శ్రీధర్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, ఎఫ్ఎస్ఓ తిరుపతి, సర్పంచ్ సముద్రాల రమేష్, పంచాయతీ కార్యదర్శి బుద్ధార్థి నరేష్, బిల్ కలెక్టర్ మనోజ్, విఆర్ఏ రాజు తదితరులున్నారు.





# ఆదిలాబాద్ వార్త



పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

# నేరరహిత జిల్లాగా రూపొందిద్దాం

**★ ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఆదిలాబాద్ జిల్లాను నేర రహిత జిల్లాగా రూపొందిద్దామని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో ఆర్థిక నేరాలను ఆరికట్టడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమైనదని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో పట్టణంలోని అన్ని బ్యాంకులకు సంబంధించిన రీజనల్, బ్రాంచ్ మేనేజర్స్ అధికారులతో జిల్లాఎస్పీ భద్రత కోణంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సుమారు 45 బ్యాంకులకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి ఒక్క బ్యాంక్ తెలంగాణ పబ్లిక్ సేఫ్టీచట్టం 2013 ప్రకారం కొన్ని సూచనలను తప్పకుండా పాటించాలని, అందులో భాగంగానే బ్యాంకు పరిసరా ప్రాంతాలలో కనీసం నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్న రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్క బ్యాంకుకు సంబంధించిన సీసీ కెమెరాలను 30రోజులకు తగ్గకుండా బ్యాకప్‌ను ఏర్పాటు చేసుకోవాలని, ఎటువంటి సందర్భంల్లోనైనా పోలీసు అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించి ఆర్థిక నేరాలను అరికట్టడంలో తోడ్పాటునియాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వి ఉమేందర్, ఒకటవ పట్టణ సీఐ పి సురేందర్, ఆదిలాబాద్ గ్రామీణ సీఐ బి. రఘుపతి, ట్రాఫిక్ సీఐ కొంక మల్లేష్, పట్టణంలోని బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

సిరికొండ, ప్రభాతవార్త



సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిల్ల స్వామి సమాచార హక్కు రక్షణ చట్టం 2005 అక్టోంబర్ 12లో అమలులోకి వచ్చి నేటికీ 17 సంవత్సరాలు పూర్తవుతుందని జిల్లా సమాచారం రక్షణ చట్టం 2005జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిల్ల స్వామి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో వివిధ సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకొని అధికారం సమాచార హక్కు రక్షణ చట్టంకు ఉందని అన్నారు. మనం ఏ ఆఫీసులో అడిగిన కావాల్సిన సమాచారం పొందవచ్చన్నారు. సామాన్యుడికి ఏ ఆఫీసులో అయినా తనకు కావాల్సిన సమాచారాన్ని రాబట్టడం చాలా కష్టమని, ఈనేపథ్యంలో అక్టోంబర్ 12,2005 న ఈ సమాచార హక్కు రక్షణ చట్టం దేశమంతటా అమల్లోకి వచ్చిందని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ హామీతో సమ్మె విరమించిన వీఆర్ఏలు

లోకేశ్వరం, ప్రభాతవార్త

ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల వీఆర్ఏలు గత 81 రోజులుగా నిరవదిక సమ్మె బాట పట్టిన సంగతి తెలిసిందే. కాగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ప్రభుత్వ హామీతో సమ్మెను విరమించి విధుల్లో చేరుతున్నట్లు గురువారం రోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సరితకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాలు, పార్టీలు, నాయకులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్‌మీడియా తదితరులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు మల్కాపురం గంగన్న, జిల్లా కో కన్వీనర్ జలంధర్, ఆయా గ్రామాల వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.




## నోట్‌బుక్స్ అందజేత

తలమడుగు, ప్రభాతవార్త

మండలంలోని కుచ్లాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ప్రాథమిక విద్యార్థులకు తలమడుగు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి ఆధ్వర్యంలో 174మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో దాదాపు రూ.1500 నోట్ బుక్, పెన్ పెన్సిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సమగ్ర శీలా సెక్టోరికల్ అధికారి నర్సయ్య పాల్గొని విద్యార్థులకు నోటుబుక్స్, పెన్ను, పెన్సిల్ అందజేశారు. ముందుగా జిల్లా అధికారికి నర్సయ్యను పాఠశాల ఉపాధ్యాయులు, కార్యక్రమం అతిథులు పుష్పగుచ్ఛంతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా జిల్లా అధికారి నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రతి ప్రభుత్వ బడులలోని, విద్యార్థులకు కాడే స్వామి నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిలు అందజేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మోహితే ప్రభ దేవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగన్న, ఆరోగ్య శ్రీ ప్యానెల్ మెంబర్ రాఘవేంద్ర, తలమడుగు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ నేతుల గంగన్న, కుచ్లాపూర్ ఎస్ఎంసీ చైర్మన్ రాజేందర్, మహారాష్ట్ర బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ ఫణీంద్ర, కళ్యాణం రాజేశ్వర్, గ్రామ పెద్దలు దేవన్న, రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఇటీవల ఇచ్చోడ వద్ద ప్రమాదవాత్తు రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చివటే ఆనంద్ మరణించడం జరిగింది. చివాటే ఆనంద్‌కు భార్య, ఒక కుమారుడు తల్లిదండ్రులు ఉన్నారు. ఈయన ఆదాయంపైనే ఈయన కుటుంబం జీవనం సాగిస్తుంది. అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైన వినాయక్‌చౌక్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 1991-92 పదో తరగతి బ్యాచ్ సంబంధించిన మిత్రులు తోటి మిత్రుని కుటుంబానికి చేయూత అందించాలని సదుద్దేశంతో అందరూ కలిసి 30వేల ఆర్థిక సాయం ఆదిలాబాద్ పట్టణం సాయినగర్‌లో నివసిస్తున్న తండ్రి అశోక్, కుమారు చివాటి ఆయుష్‌లకు అందజేయడం జరిగింది. మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లేష్, సారథి, సహారే కిషోర్, అజయ్, కాంబ్లీ, సుధాకర్, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

# ఆదిలాబాద్ హోంగార్డుల పనితీరు అద్భుతం

ఆదిలాబాద్‌టౌన్, ప్రభాతవార్త



ఆదిలాబాద్ జిల్లా హోంగార్డుల పనితీరు అద్భుతంగా ఉందని తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల కమాండెంట్ ఐఆర్ఎస్ మూర్తి పేర్కొన్నారు. గురువారం వార్షిక హోంగార్డుల పరిశీలన భాగంగా ఉదయం ఆదిలాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల పరేడ్‌ను, వారి యూనిఫాం ధరించిన తీరును, విధులలో వారు కనబరిచిన ప్రతిభను క్షుణంగా పరిశీలించారు. మొదటగా సీనియర్ హోంగార్డు పరేడ్ కమాండర్ భూమన్న ఆధ్వర్యంలోని హోంగార్డు యూనిట్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం హోంగార్డు ఆర్ఐ ఎం వంశీకృష్ణ ఆధ్వర్యంలో అద్భుతంగా ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు అందరీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హోంగార్డు ఆఫీసుని పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. అద్భుతమైన పరేడ్‌ను నిర్వహించిన పరేడ్ కమాండర్ హోమ గార్డు భూమన్నకు నగదు బహుమతితో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ ఎం. వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# రాంపూర్, మైసంపేటలో గ్రామసభ

**ఖానాపూర్, ప్రభాతవార్త**

కవ్వాల్ పెద్దపులుల సంరక్షణ కేంద్రం పరిధిలో ఉన్న కడెం మండలంలోని మైసంపేట, రాంపూర్ గ్రామాలను మైదాన ప్రాంతానికి తరలించేందుకు రెండు గ్రామాలలో అటవీశాఖ అధికారి సునీల్ హిరామత్, అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు కోరుకున్నట్లుగానే భూమికాని, డబ్బులు కాని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణం కొరకు స్థలాలను కేటాయించడం జరిగిందని, నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, జాయింట్ ఖాతా తెరిపించాలని కలెక్టర్ బ్యాంక్ అధికారిని ఆదేశించారు. రాంపూర్, మైసంపేట గ్రామాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియాలో ఉన్నందున ఈ రెండు గ్రామాలను పునరావాసం కల్పించుటకు అక్కడి నుంచి మైదాన ప్రాంతం



అయిన కడెం మండలం పెత్తరపు ప్రాంతానికి తరలించేందుకు రఎండు గిరిజన గ్రామాలకు చెందిన 142 కుటుంబాలను తరలించే ప్రక్రియ త్వరలోనే మొదలవుతుందన్నారు. ఇందుకోసం కావాల్సిన నిధులు వచ్చాయని, వచేనచ వారంలో పలు సంబంధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఇళ్ల నిర్మాణానికి 12 ఎకరాలు సాగు భూమి కొరకు 207 ఎకరాలు ఇదివరకే ఎంపిక చేశామని తెలిపారు. అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జాయింట్ అకౌంట్ ప్రక్రియ తొందరగా చేపట్టాలని కోరారు. ఈ గ్రామ సభలో సంబంధిత అధికారులు, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## గోదాముల నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన సిడిఓ శ్రీనివాస్‌రెడ్డి

**లోకేశ్వరం, ప్రభాతవార్త**

లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో పిఎసిఎస్ ఆద్వర్యంలో గోదాములు నిర్మించనున్న స్థలాన్ని గురువారం రోజున డిసిఓ (జిల్లా సహకార అధికారి) శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి పరిశీలించడం జరిగిందని పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు తెలియజేశారు. ఈ సందర్భంగా డిసిఓ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మెన్ రత్నాకర్‌రావులు మాట్లాడుతూ.. ధాన్యాన్ని తరలించడంలో రైతులు పడుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు గోదాముల నిర్మాణాన్ని చేపడుతున్నామని, త్వరలోనే పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో ఎంపిపి లలితా భోజన్న, తెరాసా సోషల్ మీడియా అధ్యక్షులు బండి ప్రశాంత్, విడిసి అధ్యక్షులు భోజారెడ్డి, మారెన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐఈవో

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం గురువారం రోజున ఉదయం కళాశాల ప్రారంభ సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధనా, బోధనేతర సిబ్బంది సమయపాలన పాటించడం పైన సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత ప్రతీ క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముచగా మాట్లాడుతూ అన్ని క్లాసులు జరుగుతున్నాయా, ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగిందా అని తెలుసుకుని విద్యార్థులకు కొన్ని సూచనలు చేశారు. ఈ రోజు నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ అమలులోకి వచ్చిందని, కావున ప్రతీ విద్యార్థి కళాశాలకు హాజరు కావాలని, 75 శాతం హాజరు లేకపోతే పరీక్ష ఫీజు చెల్లింపునకు అవకాశం ఉండదని, అంతేకాకఉండా స్కాలర్‌షిప్ డబ్బులు కూడా రావని తెలిపారు. కళాశాలలో నిర్వహించే వారాంతపు యూనిట్ టెస్ట్, అర్ధవార్షిక పీరక్షలు తప్పనిసరిగా రాయాలని అప్పుడే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్, కళాశాల ప్రిన్సిపాల్ కందూరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు కుటుంబ పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



జర్నలిస్టు కుటుంబంలోని పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీంధర్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. స్పందించిన విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, సీనియర్ సూపరిండెంట్ భోజన్నలు వెంటనే 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ జారీచేసి మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో జిల్లా ప్రధానకార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మల అశోక్, పోశెట్టి, ఆర్గనైజర్ సెక్రటరీ రషీద్ ఆలం, సంయుక్త కార్యదర్శులు కూన రాజు, ప్రచార కార్యదర్శి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన వీఆర్ఏలు

**ముథోల్, ప్రభాతవార్త**



పేస్కేల్ అమలు చేయాలంటు 80 రోజులుగా చేపట్టిన వీఆర్ఏల సమ్మెకు తెరపడింది. వీఆర్ఏలతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను ముగించారు. ఈ మేరకు ముథోల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేపట్టిన వీఆర్ఏలు తాము విధుల్లో చేరుతున్నామంటు తహసీల్దార్ శ్యామ్ సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం చర్చల్లో భాగంగా తమకు ఇచ్చిన మాట ప్రకారం నవంబర్ 7న హామీని నెరవేర్చాలని అన్నారు.



## విధుల్లో చేరిన వీఆర్ఏలు..

**బాసర, ప్రభాతవార్త**

పేస్కేల్ అమలు చేయాలంటు 80 రోజులుగా చేపట్టిన వీఆర్ఏల సమ్మెను వీఆర్ఏలు విరమించారు. గురువారం విధుల్లో చేరుతున్నట్లు పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బాసర మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మెను విమరించి విధుల్లో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేసి విధుల్లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

## 108లో మహిళా ప్రసవం

**ముథోల్, ప్రభాతవార్త**



తానూర్ మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన రాథోడ్ శీతల్ అనే మహిళ గురువారం వేకువ జామున పురిటి నొప్పులతో బాధపడింది. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి ఫోన్ చేయగా గ్రామానికి చేరుకుని శీతల్‌ను అసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే రెండవ కాన్పులో పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరిని ముథోల్ అసుపత్రికి తీసుకుని వెళ్లారు. సకాలంలో సిబ్బంది ఆసుపత్రికి తరలించిన 108 పైలట్ నసురుల్లాఖాన్, ఈఎంటి సాయి ప్రసాద్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలుడు అదృశ్యం

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పొట్టపెల్లి(బి) గ్రామానికి చెందిన సుంకం గంగామణి అశోక్ దంపతుల కుమారుడు ఇందూర్ హైస్కూల్ (హాస్టల్)లో 9వ తరగతి చదువుతున్నాడు. దసరా సెలవుల నిమిత్తం స్వగ్రామమైన పొట్టపెల్లికి వచ్చి సెలవులు పూర్తవ్వగానే 12.10.2022 బుధవారం రోజు తిరుగు ప్రయాణంలో బోధన్‌కు వెళ్తున్నానని ఇంటి నుంచఇ బయలుదేరి వెళ్లాడు. 12 గంటల సమయంలో భైంసా డిపో బస్టాండ్‌లో నిజామాబాద్ బస్సును ఎక్కుతున్నట్లు సీసీ పుటేజీలో రికార్డ్ అయిన దృశ్యాన్ని కనిపెట్టారు. కానీ బాలుడు ఎక్కడికి వెళ్లాడన్న ఆచూకీ మాత్రం తెలియడం లేదని తల్లితండ్రులు భయంతో ఆందోళన చెందుతున్నారని, ఎవరికైనా కనిపించినట్లయితే దయచేసి ఆచూకీ తెలపాలని సర్పంచ్ రేఖబాయి లక్ష్మణ్ పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా లోకేశ్వరం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయికుమార్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్సై బాలుడి తల్లితండ్రులకు భరోసా ఇచ్చి వీలైనంత త్వరగా బాలుడి ఆచూకీ తెలుసుకుంటామని అన్నారు. గ్రామ సర్పంచ్ ఫోన్ నెంబర్ 9849490406, తండ్రి అశోక్ 9640182508 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## అండర్-17 గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

**- ఎంపిపి లలిత భోజన్న**

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**



లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న చోండి అక్షయ అనే విద్యార్థిని ఇటీవలే నిర్వహించిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ అండర్-17 బాలికల విభాగం తెలంగాణ జట్టులో అత్యుత్తమ ప్రతిభకనబరిచి బంగారు పతకాన్ని సాధించినందుకు గురువారం రోజున ఎంపిపి లలితా భోజన్న ఆద్వర్యంలో పాఠశాలలో సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి, పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ..పాఠశాలలో పీఈటిగా పనిచేస్తున్న శైలజా టీచర్ విద్యార్థులు క్రీడలలో రాణించేలా ప్రోత్సహించి పోటీ తత్వాన్ని అలవరుస్తున్నందుకు అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, జన్మించిన ఊరుతోపాటు చదువుకున్న పాఠశాలకు, తల్లితండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జి.అశోక్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామాభివృద్ధి కమిటి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

### ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

ప్రభుత్వం విద్యార్థులకు అన్ని మౌళిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశ్యంతో చేపట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశృాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల భవనంలో జరుగుతున్న పేయింటింగ్, ఇతర పనులను జిల్లా విధ్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా యువ, క్రీడా అధికారి శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మన ఊరు మన బడి కార్యక్రమం మొదటి విడతలో భాగంగా జిల్లాలో ఎంపికైన 248 పాఠశాలల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో వంటశాల, ప్రహరీగోడ, మూత్రశాలలు, భోజనశాల, అధనపు గదులు ఇతరత్రా నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగాల అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో వేగవంతం చేయాలని, గ్రామ పంచాయితీల పరిధిలో సర్పంచ్, విద్యాకమిటీ ప్రతినిధుల సహకారంతో పనులు పూర్తి చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల విద్యాధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని, పనులలో అలసత్వం నిర్లక్ష్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో ఐదుగురు నిందుతుల అరెస్ట్

**- నిఘా నేత్రాల ఆధారంగా నిందితుల గుర్తింపు**

జన్నారం, ప్రభాతవార్త :



రామగుండం పోలీస్ కమీషనరేట్, మంచిర్యాల జోన్, జన్నారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతలపల్లి గ్రామంలో మంగళవారం రోజున జరిగిన జింక లచ్చన్న, రాజేశ్వరి దంపతుల హత్యకు సంబంధించిన ఐదుగురు నిందితులను నిఘా నేత్రాల ఆధారంగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు జన్నారం ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. మృతుని కుమారుడు జింక వెంకటేష్ తన తండ్రి జింక లచ్చన్న తల్లి రాజేశ్వరిలను గూడా సతీష్ తలపై బలంగా కొట్టడంతో రక్తగాయాలు అయి మరణించినట్లు జన్నారం పోలీస్‌స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు జన్నారం ఎస్ఐ పోచంపల్లి సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మంగళవారం రోజున వాడలోని అందరూ జన్నారం అంగడికి వెళ్ళడంతో ఎవరూ లేని సమయంలో మృతుని ఇంటికి వెళ్ళి వారితో గొడవ పడి ముందుగా అనుకున్న పథకం ప్రకారం ఇంటిలో సిద్ధంగా ఉన్న మంచం పట్టీని తీసుకుని వచ్చి ముందుగా జింక లచ్చన్న తలపై బలంగా కొట్టడంతో క్రింద పడిపోయాడు. అడ్డుగా వచ్చిన జింక రాజేశ్వరిని కూడా అదే మంచం పట్టితో బలంగా కొట్టడంతో క్రింద పడిపోయాక చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాత నిందితులు అయిదుగురు అక్కడి నుండి పారిపోతూ హత్యకు ఉపయోగించిన మంచం పట్టీని, వారు వేసుకున్న దుస్తులను బాదంపల్లి గ్రామానికి వెళ్ళే రోడ్డు పక్కన గల ఎస్‌కె ఫంక్షన్ హాల్ వెనకాల గల పొదల్లో దాచిపెట్టి పారిపోయినట్లు తెలిపారు.

## శనగ విత్తనాల పంపిణి

జైనూర్,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సహకార సంఘం గోదాములో గురువారం ప్రభుత్వం ద్వారా రాయితీపై సరఫరా అయిన శనగ విత్తనాలను రైతులకు గురువారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం రబీ సాగుకోసం శనగ విత్తనాలను రాయితీపై సరఫరా చేసిందన్నారు. 25 కిలోల శనగ బస్త 1650 రూపాయలకు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు వారి వారి పట్టాపాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలు తీసుకొచ్చి రాయితీపై అందించబడుతున్న శనగ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్, సీఈఓ జనార్ధన్ తదితరులు ఉన్నారు.



## మానవసేవయే మాధవసేవ అంటున్న మల్యాల దంపతులు..

**- మల్యాల రాజయ్య యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు**

**మల్యాల సుష్మ శ్రీపతి దంపతులు**

మంచిర్యాల, ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్, డీసీపీ మీదుగా ఉత్తమ రక్తదాత అవార్డు తీసుకుంటున్న మల్యాల శ్రీపతి



రక్తదానం చేస్తున్న మల్యాల సుష్మ

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ నందు గల మల్యాల శ్రీపతి స్వతంగా నూనె దుకాణం యజమాని అయినప్పటికీ తన తండ్రి మల్యాల రాజయ్య జ్ఞాపకార్థం స్వచ్ఛంద సంస్థను ప్రారంభించి సమాజంలో పలు సేవా కార్యక్రమాలు రక్తదానాలు చేస్తూ యువకులకు వ్యాపారవేత్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు తాను 50 సార్లు రక్తదానం చేసి తన భార్య సుష్మతో పలుమార్లు రక్తదానం చేయించి పలువురు జిల్లా కలెక్టర్లతో ఉత్తమ రక్తదాన అవార్డులు అందుకున్నారు. కరోన లాక్‌డౌన్ సమయంలో నిరుపేదలకు బాటసారులకు తన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆహారం అందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కొన్ని ముంపు ప్రాంతాలలో తన వంతు సహాయంగా నిత్యవసర వస్తువులు, ఆహారము అందజేస్తూ పలువురికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. స్వతహాగా తాను అంగవైకల్యంతో ఉన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఇతరులకు సహాయపడుతున్నారు. జిల్లాలో ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్న వారికి రాత్రి అయినా పగలైనా ముందుండి తన స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలందిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేసి ప్రజల మన్ననలు ఆశీర్వాదాలు తీసుకుంటానని మానవసేవే మాధవసేవ అని సుష్మ శ్రీపతి దంపతులు తెలిపారు.

## జాతీయ సేవా పథకం వాలంటీర్స్‌కి గుజరాత్‌లో పరేడ్

మంచిర్యాల, ప్రభాతవార్త :

జాతీయ సేవాపథకం వాలంటీర్స్‌కి వెస్ట్‌జోన్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌ను నవంబర్ మొదటి వారంలో గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించనున్నారు ఇట్టి వెస్ట్‌జోన్ క్యాంపులో సెలెక్ట్ అయిన వాలంటీర్స్ జనవరిలో డిల్లీలో నిర్వహించబోయే రిపబ్లిక్‌డే పరేడ్‌లో పాల్గొనే అవకాశం ఉండును. కావున మంచిర్యాల జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన వాలంటీర్స్ ఈ నెల కాకతీయ యూనివర్సిటీలో 19న సెలెక్షన్స్ నిర్వహించబడును. ఆసక్తి గల వాలంటీర్స్ కళాశాల నుండి 1 అమ్మాయి, 1 అబ్బాయి వాలంటీర్షిప్ సర్టిఫికేట్ తీసుకొని 19న కాకతీయ యూనివర్సిటీలో జరుగబోయే సెలెక్షన్స్‌కి హాజరు కాగలరని డా॥ ఉదారి చంద్రమోహన్ గౌడ్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర కీలకం

**- సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్, పిపి) ఎన్.బలరాం**

నస్పూర్, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర కీలకమని సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్, పిపి) ఎన్.బలరాం అన్నారు. శ్రీరాంపూర్ ఉపరితల గని డంప్ యార్డ్‌పై 2019వ సంవత్సరంలో నాటిన మొక్కలను ఏరియా జియం బి.సంజీవ రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ బలరాం మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించడం, నాటిన మొక్కలలో 80 శాతం మొక్కలు వృక్షాలు కావడం హర్షణీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ఉపరితల గనులు భాగస్వామ్యం అవడంతో సింగరేణి ఖ్యాతి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు డైరెక్టర్ సుధాకర్ రావు, ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.పురుషోత్తమ రెడ్డి, గని మేనేజర్ జనార్ధన్, ఫారెస్ట్ అధికారి రమణ రెడ్డి, గని రక్షణాధికారి వీరయ్య, సర్వే అధికారి సంపత్, ఎస్ఈ శ్యాంసుందర్, సీనియర్ సెక్యూరిటి అధికారి మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతిఒక్కరు సహకరించాలి

**- నస్పూర్ మున్సిపల్ కమీషన్ టి.రమేష్**

నస్పూర్, ప్రభాతవార్త



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతిఒక్కరు ప్రతిఒక్కరు సహకరించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని నస్పూర్ మున్సిపల్ కమీషన్ టి.రమేష్ అన్నారు. గురువారం నస్పూర్ మున్సిపాలిటి పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న పలు టిఫిన్ సెంటర్లు, బేకరీలకు మున్సిపల్ కమీషనర్ జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలకు వ్యాపారస్తులకు వివరించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్టతో తయారుచేసిన సంచులకు వినియోగించాలని సూచించారు. నస్పూర్ పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా చేయాలని వ్యాపారస్తులు, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నస్పూర్ మున్సిపల్ కమీషనర్ తన్నీరు రమేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు బహిరంగ ప్రదేశాలు, రోడ్ల పై చెత్త వేయకుండా మున్సిపల్ ట్రాలీలలో వేసి సహకరించాలని కోరారు. పారిశుద్ధ్య సిబ్బంది రహదారులు, మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ కేడిక ప్రశాక్ రెడ్డి, వార్డు అధికారి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి గిరిజన ఉద్యోగులు

# ఉన్నత స్థానాలను అధిరోహించాలి

✤ సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ పంతులా నాయక్





భుక్య నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న సింగరేణి గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు, కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి గిరిజన ఉద్యోగులు

జైపూర్, ప్రభాతవార్త

సింగరేణిలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంటన దరావత్ పంతులా నాయక్ పేర్కొన్నారు. గురువారం రామగుండం-2 ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి గిరిజన ఉద్యోగిగా పనిచేస్తున్న భుక్య నాగేశ్వర్‌రావు అమెరికాలోని అంతర్జాతీయ మేయిన్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి తరపున వెళ్లడం హర్షనీయమన్నారు. దీనికి సహకరించిన సింగరేణి గిరిజన ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థలో ఫారెన్ ట్రిప్‌లో భాగంగా ఎస్టీ ఉద్యోగులను ఎంపిక చేయడంపై సింగరేణి యాజమాన్యానికి సంగరేణి గిరిజన సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అమెరికా నుంచి తిరిగి వచ్చిన ఆయనను సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లినందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్‌నాయక్, రామగుండం -2 ఏరియా లైసన్ ఆఫీసర్ కోటేశ్వర్‌రావు, రామగుండం -3 ఏరియా ప్రెసిడెంట్ వినాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భుక్య కిషన్, నూతనంగా ఉద్యోగంలో చేరిన గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.



## విధుల్లోకి చేరిన వీఆర్‌ఏలు

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండలంలోని వీఆర్‌ఏలు ప్రభుత్వ హామీ మేరకు సమ్మె విరమించి విధుల్లోకి చేరుతున్నట్లు తహసీల్దార్ సరితకు పత్రాన్ని అందజేశారు. విధుల్లోకి ఈ రోజు నుండి చేరుతున్నట్లు వీఆర్‌ఏలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు కమలాకర్, నారాయణ, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ

బెజ్జూర్, ప్రభాతవార్త

బెజ్జూర్ గ్రామ పంచాయతీలో జరిగిన దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం డీఆర్‌డీఓ సురేందర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యుల సమక్షంలో విచారణ జరిపారు. గ్రామ పంచాయతీ వార్డుల సభ్యుల అభిప్రాయాన్ని వ్రాతపూర్వకంగా స్వీకరించారు. ఇట్టి నివేదికలను ఉన్నతాధికారులకు అందించనున్నామని జిల్లా కలెక్టర్ నిర్ణయం మేరకు చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. ఇట్టి విచారణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీలోని 14 మంది వార్డు సభ్యుల్లో 12 మంది హాజరు కాగా మరో ఇద్దరు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ సురేష్‌బాబు, ఎంపీఓ రమేష్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి పోచాలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## కుమ్రం సూరు వర్ధంతి గోడ ప్రతుల ఆవిష్కరణ

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త

ఆదివాసిల ఆరాధ్యదైవమైన కుమ్రం భీం ప్రధాన అనుచరుడు కుమ్రం సూరు వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివాసిలు కుమ్రం సూరు 25వ వర్ధంతికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 15న జరిగే వర్ధంతికి ఆదివాసిలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం గోడ ప్రతులను కోలాం సంఘం నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్ధంతి నిర్వహణ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆదివాసీలకు రాయితీపై విత్తనాల పంపిణి

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త



ఆదివాసి రైతులకు జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రాయితీపై విత్తనాలు పంపిణి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అబిన్ అహ్మద్‌తో కలిసి రాయితీపై విత్తనాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ గిరిజన రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే, అధిక పోషక విలువలు కల్గిన జొన్నరకం సీఎస్‌వి 20ఆర్ విత్తనాలను పంపిణి చేయడంతో పాటు జొన్న సాగులో మెలుకులపైన అవగాహన కల్పించారు రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైన దృష్టిసారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు మిలింద్, ఖాదర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## గ్రూప్-I పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలి

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరై పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ సురేష్‌కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని చేరుకుని సరైన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేటట్లు రవాణా ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు 8.30లోపే చేరుకోవాలని అదే సమయానికి బయోమెట్రిక్ హాజరు ప్రారంభం అవుతుందని ఉదయం 10.15 గంటల తర్వాత పరీక్ష కేంద్రం గేట్లు మూసివేయబడతాయని ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించడం జరగదని, పరీక్ష కేంద్రంలోకి పరీక్ష ప్యాడ్‌లు, బ్యాగులు, సెల్‌ఫోన్‌లు, స్మార్ట్ వాచ్‌లు, క్యాలికిలేటర్‌లు, తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని అభ్యర్థులు షూ్యలు ధరించకూడదని చెప్పులు మాత్రమే వేసుకోవాలని వారి వెంట పరీక్ష హాల్‌టికెట్, పెన్నులు, ఒరిజినల్ ఫోటో ఐటెంటిటి ప్రూఫ్ తప్పనిసరిగా తీసుకురావాలని లేనిచో అనుమతించరని అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌పై అన్ని వివరాలు సరిచూసుకోవాలని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు నమోదు ఉన్నందున మెహింది, టాటులు ఉండకూడదని తెలిపారు. మరింత సమాచారం, సహాయం కోసం టీఎస్‌పీఎస్‌సి 18004253424, జిల్లా హెల్ప్‌లైన్ నెంబర్ 18005991200, 08733-279333లలో సంప్రదింవచ్చని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ నిధులు విడుదల

- త్వరలో ఆయా లబ్దిదారులకు పంపిణి : ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్, ప్రభాతవార్త

నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తులకు సంబంధించి రూ.9 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తెలిపారు. ఆయా మండాలల్లో లబ్దిదారులకు త్వరలోనే చెక్కులు పంపిణి చేస్తామన్నారు. నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కేసిఆర్‌కి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

ముథోల్, మాసర, చాక్‌పెల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న షాదిఖానాలకు ప్రభుత్వం రూ.50లక్షలు విడుదల చేసిందని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తెలిపారు. అలాగే నియోజకవర్గంలో షాదిముబారక్ పథకానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని నదీమ్ అహ్మద్ (ప్రిన్సిపల్ సెక్రటరి మైనార్టీ వెల్ఫేర్)ని హైదరాబాద్‌లో కలిసి ఎమ్మెల్యే విన్నవించారు.

## పీఆర్‌టియూ మండల కమిటి ఎన్నిక

కౌటాల, ప్రభాతవార్త

గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సి భవనంలో పీఆర్‌టియూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పీఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు తౌటం శ్యామ్‌సుందర్ పాల్గొని మండల కమిటిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల అధ్యక్షుడిగా రామగిరి సాయికిరణ్ (ఎంపిపిఎస్ బారెవాడ), ప్రధాన కార్యదర్శిగా వడ్లై ఉమేష్ (ఎంపిపిఎస్ గుండాయిపేట్)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి రుద్ర అలేఖ్య, నాయకులు జాదవ్ దేవిచంద్, అల్లూరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో అందుబాటులో ఉండి సేవలందించాలి

జైనూర్, ప్రభాతవార్త



అత్యవసర సమయంలో ప్రజలు 108కు కాల్ చేస్తారని, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండి సేవలందించాలని 108 జిల్లా ఈఎంఈ విఘ్నేశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని 108 పాయింట్ వద్ద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108కు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. మండలంలోని 108 ద్వారా మంచి సేవలు అందుతున్నట్లు ప్రజల్లో గుర్తింపు ఉందని అంకిత భావంతో పనిచేస్తున్నందుకు 108 సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంలో 108 పైలెట్ లట్పుటె ఉద్దవ్, తదితరులు ఉన్నారు.

# పోడు భూముల సర్వే పక్కాగా చేపట్టాలి

**- అధికారులు సమన్వయంతో సర్వే పనులు పూర్తి చేయాలి**
**- పారదర్శకతతో పాటు అడువులను కాపాడాలి**
**- కోనరావుపేటలో సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** పోడు భూముల సర్వే పారదర్శకతతో పాటుగా పక్కాగా చేపట్టాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం కోనరావుపేట మండలం భూక్యారెడ్డి తండా గ్రామంలో జరుగుతున్న పోడు భూముల సర్వే పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలోన సర్వే పనులు ఏ విధంగా జరుగుతున్నాని అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అను గుణంగా సర్వే పనులు చేపట్టాలనీ, పోడు చేస్తున్న భూమిని కాకుండా కొత్తగా అటవీ భూమి





అక్రమణ చేసిన వాటిని సర్వే చేపట్ట వద్దన్నారు. అర్హులకు న్యాయం జరగాలనే ప్రభుత్వ లక్ష్యం ప్రకారం రెవెన్యూ,ఫారెస్ట్, వ్యవసాయశాఖ ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పోడు భూముల పై హక్కుల ప్రాథమిక నివేధికను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 66 గ్రామాలకు నుంచి 14 వేల 31 ఎకరాల భూముల పై హక్కులు కల్పించాలని, 5 వేల 940 ఫిర్యాదులు అందయాని అన్నారు. వీటిని ఆధారంగా చేసుకోని అధికార బృందాలు క్షేత్రస్థాయిలో సర్వే పనులు చేపడుతున్నారని అన్నారు. అటవీ సంపదను సంరక్షిస్తూనే, అర్హులైనా వారికి అటవీ హక్కుల కల్పనకు అధి కారులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట అదనపు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# సిపి సత్యనారాయణకు ఫోటో పెయింటింగ్ బహుకరించిన ప్రముఖ ఆర్టిస్ట్ ప్రభు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** కరీంనగర్ పోలీస్ కమీషనర్ సత్యనారాయణకు తన ఆర్ట్ ఫోటో పెయింటింగ్‌ను ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) బహుకరించారు. జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) అతను గీసిన కరీంనగర్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ ఐపిఎస్ డిఐజీ ఫోటో పెయింటింగ్‌ను గురువారం కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయనకు అందజేశారు. తన పెయింటింగ్ ఫోటో చూసి మురిసిపోయిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ సత్యనారాయణ ఐసిఎస్ డిఐజీ ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్(ప్రభు) ను అభినందించారు.

# బ్యాంక్ లావాదేవిలపై విద్యార్ధులకు అవగాహన

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్ధులకు గురువారం ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ దేవేందర్ బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్ధులు తమ ఉపాధ్యాయులతో బ్యాంక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మేనేజర్ క్రెడిట్, డెబిత్‌తో పాటు ఏటిఎం, ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ సైన్స్ టీచర్ ముల్కల కుమార్ మాట్లాడుతూ... క్షేత్ర పర్యటన వల్ల పరిశీలన, పరిశోధనాత్మక దృక్పథం పెంపొందిస్తున్నారని, సాధారణ తరగతి బోధనకు భిన్నంగా ప్రతక్ష్యంగా పరిసరాలు, యంత్రాలతో పరిచయం వల్ల విద్యార్ధుల వివరణాత్మక, విమర్శనాత్మక, విశ్లేషణత్మక దృక్పథం పెరిగి ఎక్కువ కాలం గుర్తుండే విధంగా దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులి



అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు వేణు, జయపాల్ రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా కోర్టు నిర్వహించిన వారిపై కేసు నమోదు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా ప్రజా కోర్టు నిర్వహించిన వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ రామచంద్ర రావు తెలిపారు. ధర్మారం - జమ్మికుంట కు చెందిన మారెపల్లి రఘుపతి, మోతే అశోక్‌ల మధ్య గల భూ వివాదం గురించి తీన్మార్ మల్లన్న అనే టీం కు రాష్ట్ర కన్వీనర్ అని చెప్పుకుంటున్న దాసరి భూమయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రజా కోర్టు పేరుతో పంచాయితీ నిర్వహించి, రెచ్చగొట్టే విధంగా పంచాయితీ నిర్వహించడం వలన ఇరు పక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని పెట్రోలింగ్ నిర్వహిస్తున్న జమ్మికుంట పోలీస్ సిబ్బంది ధర్మారం చేరుకొని పరిస్థితిని అదుపు చేయడం జరిగిందని తెలిపారు. ఎటువంటి అనుమతి లేకుండా ప్రజా కోర్టు నిర్వహించి శాంతి భద్రతలకు భంగం కలిగించిన దాసరి భూమయ్య మరి కొంత మందిపై చట్ట ప్రకారం చర్య తీసుకొని పెట్రోలింగ్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కె. రామచందర్ రావు తెలిపారు.

# దళిత బంధుతో ఆర్ధికంగా అభివృద్ధి చెందుతున్న లబ్ధిదారులు

**- శుభాకాంక్షలు తెలిపిన దళిత రత్న అవార్డు గ్రహీత ప్రభాకర్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కేసీఆర్ ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిన దళిత బంధు పథకంతో దళితులు ఆర్ధికంగా అభివృద్ధి చెందుతున్నారని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ అన్నారు. దళిత బంధు పథకం ద్వారా వచ్చిన లాభంతో సైకిల్ నుండి బైక్ కొనుగోలు చేసిన రామ్మూర్తికి దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల రామ్మూర్తి బుధవారం గత కొన్ని నెలల క్రితం దళిత బంధు పథకం మంజూరు కాగా దాని ద్వారా వచ్చిన లాభంతో 50వేల రూపాయలు డౌన్ పేమెంట్ చేసి హీరో బైక్‌ను కొనుగోలు చేయగా ప్రభు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ.... దళితులందరూ దళిత బంధు ద్వారా వచ్చిన యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. లక్షల రూపాయలను కోట్ల రూపాయలుగా మార్చి సిఎం కేసీఆర్‌కి కృతజ్ఞత భావంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం అధినేత ప్రసాద్, ప్రభాకర్ రావు, శ్రీరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాత వార్త:** విశ్వబ్రాహ్మణ జాతి ముద్దబిడ్డ, తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ఎమ్మెల్సీ బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనా చారి 67వ జన్మదిన వేడుకలను జిల్లా విశ్వబ్రహ్మణ / విశ్వకర్మ సంఘం, జిల్లా విఈడబ్ల్యూఏ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గీతా భవన్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానాకి ముఖ్య అతిధిగా రాష్ట్ర విశ్వబ్రహ్మణ సంఘం ఉపాధ్యక్షులు గుండోజు లక్ష్మయ్య, టిఆర్‌ఎస్ నాయకులు ఉల్లేంగుల ఏకానందం హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండోజు లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీరామోజు రవీంద్ర చారి, జిల్లా కో కన్వీనర్లు జకోజు రమేష్, ముత్తోజ్ ప్రభాకర్, పూసాల రాధాకృష్ణ, ఉదరపు మారుతి, కట్ట శ్రీకాంత్, నాగసముద్రం శ్రీనివాస్, కనపర్తి సత్యనారాయణ, పోలోజు నరసింహ చారి, పెందుట నరసింహ చారి, మియాపురం లక్ష్మణాచారి, నగునూరి రమేష్, దుర్శేటి శ్రీనివాస్, కార్పెంటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాయతోజు బ్రహ్మచారి,జిల్లా విఈడబ్ల్యూఏ గౌరవ అధ్యక్షులు కదార్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి బూర్గోజు రవీందర్, జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కదార్ల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కట్ట జగన్, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు రావుల శ్రీకాంత్, ప్రధానకార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా విఓపిపిఏ నాయకులు వేములవాడ ద్రోణాచారి, సింహరాజు, కోదండ రాములు, గాలిపల్లి శంకరయ్య, గద్దె సత్యనారాయణ, విశ్వాబ్రాహ్మణ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన తాడి కార్పొరేషన్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** గత కొద్ది రోజుల క్రితం తాడిచెట్టు నుండి పడి గాయపడిన గీతా కార్మికునికి ఆర్థిక సహాయం చెక్కును



అందజేశారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో పల్లెర్ల మొగిళి తాడిచెట్టు నుండి పడి తీవ్ర గాయాలు కావడంతో వారికి సంబంధించిన వివరాలను ఒల్లాల సాంబయ్య మేడగోని బుచ్చయ్యకి పంపించగా వారు సంపునూర్ మల్లేశం గౌడ్ కి సమాచారాన్ని పంపించగా బిసి కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్ బుర్రం వెంకటేశం గౌడ్ ఐఏఎస్‌కి పంపించగా వెంటనే స్పందించి 15వేల చెక్కును బిసి కార్పొరేషన్ కరీంనగర్‌కి పంపించగా వారు గురువారం బిసి కార్పొరేషన్ అధికారి రాజ మనోహార్ రావు, ఎండి. యూసఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మేడగోని బుచ్చయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి వొల్లాల సాంబయ్య గౌడ్, కోయడ ఉప సర్పంచ్ ముత్యం శంకర్ గౌడ్, సర్వాయి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గణపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.